మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ /వనపర్తి /జోగుళాంబ గద్వాల /నారాయణపేట



# ఆంజనేయస్వామివారిని దర్శించుకున్న ఎమ్మెల్యే..

## అనంతరం రామ్‌లీలా మైదానంలో ఏర్పాట్ల పరిశీలన భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకూడదు: ఎమ్మెల్యే

**నారాయణపేట, డిసెంబరు 07 ప్రభాతవార్త :** మక్తల్ పడమటి ఆంజనేయస్వామి జాతర బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి పెళ్లిరోజును పురస్కరించుకుని శ్రీపడమటి ఆంజనేయస్వామి దేవాలయంలో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పూజారులు పూజలు నిర్వహించి ఎమ్మెల్యేను ఆశీర్వదించారు. అనంతరం ఎమ్మెల్యే రామ్‌లీలా మైదానంలో తిరుగుతూ అధికారులతో మాట్లాడుతూ భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అన్నారు. మున్సిపల్ అధికారులు ప్రత్యేకంగా త్రాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలని రోడ్లపై ఎప్పటికప్పుడు నీటిని చల్లాలని, దుమ్ముధూళి రాకుండా ఉంటుందని అన్నారు. అదేవిధంగా పోలీస్ వారికి ప్రత్యేక బందోబస్తు నిర్వహించాలని దేవాలయం ముందు గ్రాఫిక్ వెళ్లకుండా ట్రాఫిక్ డైవర్ట్ చేయాలని అన్నారు. వారు వెంట ఆలయ ఈఓ, మక్తల్ సీఐ సీతయ్య, ఎస్సై పర్వతాలు, విశ్వహిందూ పరిషత్ నాయకులు, భీంరెడ్డి, రమేష్, టిఆర్ఎస్ నాయకులు శేఖర్‌రెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, నేతాజీ, రుద్ర, సందడి రామలింగం తదితరులు ఉన్నారు.



రామ్‌లీలా మైదానంలో ఏర్పాట్లు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

# అంతర్జాతీయ స్థాయిలో వైద్యం..

## మహబూబ్‌నగర్‌లో మెడికల్, టూరిజం మంత్రి డా.వి. శ్రీనివాస్‌గౌడ్



జూమ్ మీటింగ్‌లో మాట్లాడుతున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్



జూమ్ మీటింగ్‌లో పాల్గొన్న డాక్టర్లు

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, డిసెంబరు 07 ప్రభాతవార్త :** మహబూబ్‌నగర్‌ను సీఎం కెసిఆర్ సహకారంతో మెడికల్, టూరిజంగా అభివృద్ధి చేసేందుకు అమెరికా, ఇంగ్లాండ్, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ లాంటి వివిధ దేశాల్లో స్థిరపడిన ప్రఖ్యాతి గాంచిన ఉమ్మడి జిల్లాకు చెందిన డాక్టర్లు అంతర్జాతీయ స్థాయిలో వారు పుట్టిన గడ్డకు వైద్య సేవలు అందించేందుకు డా. శ్రీనిగంగపాని ఆధ్వర్యంలో ఈ వర్ద్ గ్లోబల్ డాక్టర్స్ అసోసియేషన్ సహకారంతో ఏర్పాటు చేసిన ఈ గ్లోబల్ డాక్టర్స్ జూమ్ మీటింగ్‌లో రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి డా.వి. శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు. సీఎం కెసిఆర్ ఆదేశాల మేరకు మహబూబ్‌నగర్ జిల్లాలో ఇకపై సరైన వైద్యం అందక మరణించే ఘటనలు పునరావృతం కాకుండా అంతర్జాతీయ స్థాయిలో మహబూబ్‌నగర్ జిల్లాలో ఆధునిక, మెరుగైన వైద్య సేవలు అందించే లక్ష్యంతో వివిధ దేశాల్లో స్థిరపడిన ప్రముఖ డాక్టర్లు, స్థానిక మహబూబ్‌నగర్ జిల్లాలో సేవలందిస్తున్న డాక్టర్లతో కలిసి కన్సల్టింగ్ వైద్య సేవలు అందించేందుకు ఈ సేవా క్లినిక్స్‌ను జనవరి 2023లో ప్రారంభిస్తున్నట్లు రాష్ట్ర మంత్రి శ్రీనివాస్‌గౌడ్ వెల్లడించారు. శరవేగంగా అభివృద్ధి చెందుతున్న మహబూబ్‌నగర్‌ను సీఎం కెసిఆర్ సహకారంతో మెడికల్ టూరిజంగా తీర్చిదిద్దుతున్నామన్నారు. మహబూబ్‌నగర్ జిల్లాలో మెడికల్ టూరిజం అభివృద్ధిపై రాష్ట్ర ఐటిశాఖ మంత్రి కెటిఆర్, వైద్యారోగ్యశాఖ మంత్రి హరీష్‌రావులతో కలిసి చర్చించి తదుపరి చర్యలు తీసుకుంటామన్నారు. హైదరాబాద్‌లో జరిగిన జూమ్ మీట్‌లో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన వివిధ దేశాల్లోని ప్రముఖ డాక్టర్లు, జిల్లాకు చెందిన డాక్టర్లు మహబూబ్‌నగర్ డా. రామ్మోహన్ ఐఎంఎ ప్రెసిడెంట్, డా. మధుసూదన్‌రెడ్డి, డా. శ్యాముల్, డా. శరత్‌చంద్ర, డా. వంశీకృష్ణ, రవిచందర్, సీఈఓ సాఫ్ట్‌పాత్ సిస్టమ్స్, డా. విజయ్‌కాంత్, జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. జీవన, డా. మహేష్‌బాబు, డా. నర్సింహులు పాల్గొన్నారు.

# ఆకలితో అలసట..

# స్పందిస్తే ఊరట..!

## అల్పాహారం అందిస్తే మేలంటున్న పది విద్యార్థులు

**గండీడ్, డిసెంబరు 07 ప్రభాతవార్త :** ప్రతి విద్యార్థి జీవితంలో 10వ తరగతి కీలకం. ఇందులో మంచి గ్రేడ్ సాధించాలని కలలు కంటున్నారు. పదవ తరగతి పరీక్షా ఫలితాలలో రాష్ట్రంలో జిల్లా ప్రథమస్థానం సాధనకు విద్యాశాఖ అధికారులు ప్రణాళికలు రూపొందించారు. నిత్యం రెండు వేలలు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు ఉండగా 1169 మంది చదువుకుంటున్నారు. మరెన్నో పరీక్షలు జరగనుండగా శత శాత ఉత్తీర్ణత సాధించాలని అధికారులు నిర్దేశించుకున్నారు. తరచూ పరీక్షలు నిర్వహిస్తూ ఆయా అంశాలలో వెనుకబడిన వారిపై శ్రద్ధ చూపుతున్నారు.

**రెండు వేళల్లో....** విద్యార్థులకు నిత్యం ఉదయం 8.45 గం.ల నుండి 9.30 గం.ల వరకు తిరిగి సాయంత్రం 4.30 గం.ల నుండి 5.30 గం.ల వరకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. ఉదయం పిల్లలు తినకుండా పాఠశాలకు వస్తున్నారు. కేవలం మధ్యాహ్న భోజనమే వడ్డిస్తుండడంతో దానితోనే సరిపుచ్చుకుంటున్నారు. 150 గ్రాముల భోజనంతో వారి ఆకలి తీరడం లేదు. దూరప్రాంతాల నుంచి వస్తున్న వారు ఆకలితో అలమటిస్తున్నారు. గతంలో అల్పాహారం అందించగా మూడేళ్లుగా అదికాస్త అటకెక్కింది. ఈ సారి అధికారులు దృష్టి సారిస్తే పిల్లలకు మేలు జరిగే అవకాశం ఉంది.

**దాతలు ముందుకొస్తే...** విద్యార్థులకు అల్పాహారం అందించడం భారీ ఖర్చుతో కూడుకున్న పనేమి కాదు. తక్కువ ఖర్చుతో పల్లీలు, అటుకులు, చుడువా, బిస్కెట్లు, శనగలు, పెబ్బర్లు, ఉప్మా, జామకాయ, అరటిపండ్లు ఇచ్చే అవకాశం ఉంది. ఒక్క విద్యార్థికి రూ. 10 నుంచి 15 వరకు ఖర్చవుతుందని అంచనా, సాకారం తీసుకుంటే మూడు నెలలపాటు అల్పాహారం అందించడమే సులభమే.



కొమిరెడ్డి పల్లి జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో



**నీరసించి పోతున్నా...**

2.కి.మీ. దూరంలో ఉన్న ఆశిరెడ్డిపల్లి నుంచి పాఠశాలకు వస్తున్న సాయంత్రం ఐదున్నర గంటల వరకు తరగతులు నిర్వహిస్తుండడంతో నీరసించిపోతున్నా. గతంలో మాదిరిగా అధికారులు ప్రత్యేక చొరవ చూపి అల్పాహారం అందజేయాలి.
విద్యార్థి సాయికుమార్, ఆశిరెడ్డిపల్లి గ్రామం.



కొమిరెడ్డిపల్లిలో జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో



గండీడ్ జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో

# విద్యాభివృద్ధికి పాటుపడతా..

## - ప్రభుత్వ విప్ గువ్వల బాలరాజు



**ఉప్పునుంతల, డిసెంబరు 07 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వైద్య, విద్య రంగానికి పెద్దపీట వేసిందని విద్యాభివృద్ధికి తాను నిరంతరం పాటుపడతానని అచ్చంపేట ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ గువ్వల బాలరాజు అన్నారు. బుధవారం మండలంలోని లత్తిపూర్ గ్రామంలో మన ఊరు మనబడి కార్యక్రమంలో భాగంగా రూ. 23 లక్షల వ్యయంతో చేపట్టబోయే అదనపు తరగతి గదులకు ఆయన భూమిపూజ చేశారు. అనంతరం సర్పంచ్ మల్లేష్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ గత ఆంధ్ర పాలకుల దోపిడితోనే విద్యావ్యవస్థ కుంటుపడిందని ఉద్యమించి సాధించుకున్న తెలంగాణ ప్రాంత అభివృద్ధే లక్ష్యంగా సీఎం కెసిఆర్ కృతనిశ్చయంతో పని చేస్తున్నారన్నారు. భవిష్యత్తులో మరింత తెలంగాణ అభివృద్ధి కోసం మరింత ముందుకు సాగుతూ అందరు సహకరించాలని కోరారు. కార్యక్రమానికి ముందు ఎమ్మెల్యే కలియతిరిగారు. వివిధ పార్టీల నుండి టిఆర్ఎస్‌లో చేరిన వారికి పార్టీ కండువా వేసి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలోఎమ్మెల్యేతో పాటు తహసిల్దార్ శైలేంద్రకుమార్, ఎంపిడిఓ లక్ష్మణ్‌రావు, మండల విద్యాధికారి రామారావు, మండల పంచాయతీ అధికారి నారాయణ, ఈజిఎస్ ఏపిఓ సుదర్శన్‌గౌడ్, ఐకెపి ఎపిఎం సైదులు, ఏఈలు సందీప్‌రెడ్డి, సాయికృష్ణ, గ్రామ సర్పంచ్ మల్లేష్, పంచాయతీ కార్యదర్శి రమేష్, వ్యవసాయ విస్తీర్ణాధికారి వినోద్‌వర్మ, గ్రామస్తులు బాలకిష్టారెడ్డి, పద్మావతి రైస్‌మిల్ యజమాని పెద్ద నరేష్ యాదవ్, మండల మహిళా సంఘం మాజీ అధ్యక్షురాలు గౌతమిలు ఉన్నారు.

**పార్టీలో చేరిక...** లత్తిపూర్ గ్రామంలో వివిధ పార్టీలకు చెందిన ఈదయ్య, మహేష్, హుసేన్, ఆరకంటి గంగయ్య, నిరంజన్, ఎడ్ల తిరుపతయ్యలు ఎమ్మెల్యే సమక్షంలో టిఆర్ఎస్ పార్టీలో చేరారు.

# ప్రాజెక్టులను వెంటనే పూర్తి చేయాలి

## ఇరిగేషన్ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం

### నారాయణపేట జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష



**నారాయణపేట, డిసెంబరు 07 ప్రభాతవార్త :** భీమా, కోయిల్‌సాగర్ ప్రాజెక్టు కాలువ పనులు త్వరితగతిన పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదేశించారు. బుధవారం కలెక్టర్ తన చాంబర్‌లో ఇరిగేషన్, రెవెన్యూ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భీమా, కోయిల్‌సాగర్ కాలువలకు సంబంధించి మిగిలిపోయిన భూసేకరణ పనులు త్వరగా పూర్తి చేసి పనులు చేపట్టాలని ఆదేశించారు. భీమా ప్రాజెక్టు కింద ఒక ప్యాకేజ్‌లో 50 ఎకరాలు, మరో ప్యాకేజ్‌లో 83 ఎకరాల భూసేకరణ పూర్తి చేసి ఇరిగేషనన శాఖకు అప్పగించాల్సి ఉందని తెలిపారు. ఇప్పటికే అవార్డు పాస్ చేసి పరిహారం డబ్బులు కోర్టులో డిపాజిట్ చేసినవి టైటిల్ క్లియర్ ఉన్న వాటికి పరిహారం చెల్లించి ఇరిగేషన్ శాఖకు అప్పగించే విధంగా చర్యలు తీసుకోవాలని సర్వేయర్‌ను ఆదేశించారు. అదేవిధంగా కోయిల్‌సాగర్ ప్రాజెక్టు కాలువకు సంబంధించి క్షేత్రస్థాయిలో పర్యటించి రైతులతో మాట్లాడి భూసేకరణ ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. భీమా, కోయిల్‌సాగర్ ద్వారా రబీ పంటకు ఎంత వరకు సాగునీరు అందించగలమనే వివరాలను ఇరిగేషన్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ముంపు గ్రామాల పునరావాసంపై త్వరగా చర్యలు తీసుకుని మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో పాల్గొన్న ఇరిగేషన్ ఎస్ఈ శివధర్మతేజ వివరిస్తూ ఈ సంవత్సరం సంగంబండ రిజర్వాయర్, కోయిల్‌సాగర్ రిజర్వాయర్‌లో కొంత నీటి లభ్యత ఉన్నందున భీమా కింద 20 వేల ఎకరాలు, కోయిల్‌సాగర్ కింద కుడికాల్వ ద్వారా 7500 ఎకరాలకు సాగునీరు అందించే అవకాశం ఉందని కలెక్టర్‌కు వివరించారు. సమావేశంలో దేవరకద్ర డివిజన్ ఈఈ ప్రతాప్‌సింగ్, మక్తల్ ఈఈ సంజీవ్ ప్రసాద్, సర్వేయర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## సమన్వయం లేని పాలన...

# ప్రజా క్షేత్రంలో న్యాయానికే చోటు...

### - ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు



**అచ్చంపేట, డిసెంబర్ 07, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో సబ్బండ వర్గాల అభివృద్ధే ధ్యేయంగా పాలన కొనసాగిస్తామన్న మాటలు మరిచి కుటుంబపాలన కొనసాగిస్తూ రాష్ట్రాన్ని దౌర్భగ్యంగా మారుస్తున్నారని మాజీమంత్రి జూపల్లి ఎద్దేవా చేశారు. బుధవారం అచ్చంపేట మున్సిపల్‌లోని ఓ ప్రైవేటు ఫంక్షన్‌హాల్‌లో ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో మాజీమంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడారు. ఎన్నికల ముందు సమన్వయ న్యాయంతో ముందుకుసాగి నీతి, నిజాయితీతో కూడిన వ్యక్తుల ను విస్మరించి అన్యాయాలకు, అక్రమాలకు పాల్పడుతున్న వారికి స్థానం కల్పిం చి రాష్ట్రాన్ని అరిష్టం పాలు చేస్తున్నారని దుయ్య బట్టారు. ప్రజలకు తెలంగాణ రాష్ట్రా న్ని అభివృద్ధి చేస్తామని ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా మాయమా టలతో గారడి చేసేందుకు ప్రయత్నం చేస్తున్నారు కానీ రాష్ట్ర ప్రజల అభ్యున్నతి కోసం కాదని విమర్శించారు. రాజకీయ ప్రస్థానంలో న్యాయ నిర్ణేతలుగా ప్రజల వద్దకు వెళ్లి రాష్ట్రంలో సా గుతున్నపాలనను వివరించి దోషులుగా నిలబెడుతానని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో తెలంగాణ ప్రజలను మేమకం చేస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పరిచేందుకు కృషి చేస్తామన్నారు. ఆత్మీయ సమ్మేళనంతో జూపల్లి తన వర్గీయులతో సమావేశాన్ని ఏర్పాటుచేసి భవిష్యత్తు కార్యచరణకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. రానున్న రోజుల్లో కొత్త పార్టీనా లేక కాంగ్రెస్, బీజేపీ పార్టీల్లో చేరేం దుకు సిద్ధమవుతున్నారా అనే చర్చలు కొనసాగుతున్నాయి కానీ జూపల్లికి అతి సన్నితమైన వర్గాల నుంచి వచ్చిన సమాచారం మేరకు ఆత్మగౌరవాన్ని చంపుకొని రాజకీయాలు చేసి ప్రజలను మోసం చేస్తే సహించేది లేదని ఎదురు తిరిగి పోరాడేందుకు ఒక వేధికను ఏర్పాటు చేసుకుంటున్నామని, త్వరలోనే ఆ వేధికను తెలియజేస్తారనే సమాచారం.

## ఎన్నికల కమిషన్ ఆదేశాల ప్రకారం

# ఓటర్ జాబితాను పకడ్బందీగా రూపొందించాలి..

### వనపర్తి జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష




సమావేశంలో మాట్లాడుతున్న వనపర్తి జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష

**వనపర్తి ప్రతినిధి, డిసెంబర్ 07 ప్రభాతవార్త:** భారత ఎన్నికల కమిషన్ ఆదేశాల ప్రకారం స్పెషల్ సమ్మరీ రివిజన్ ముసాయిదా ఓటర్ జాబితాను పకడ్బందీగా రూపొందించాలని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాష అధికారులకు ఆదేశించారు. బుధవారం ఐడిఓసీ సమావేశ మందిరంలో స్పెషల్ సమ్మరీ రివిజన్ ఓటరు సమోదుపై ఆమె సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేయడం జరిగిందని ఆమె తెలిపారు. డ్రాఫ్ట్ ఓటరు జాబితాను పకడ్బందీగా తయారు చేయాలని ఆమె తెలిపారు. జిల్లాలో మొత్తం 2లక్షల37వేల మంది ఉండగా, ముసాయిదా జాబితాలో 11వేల మంది తగ్గడం జరిగిందని ఆమె సూచించారు. కొత్తగా ఏర్పాటు చేసిన సాఫ్ట్‌వేర్ ద్వారా ఒకే మాదిరిగా ఉన్న ఓటర్ల ఫోటోలను గుర్తించి తొలగించడం జరుగుతుందని ఇందులో భాగంగా 8వేల మంది ఓటర్లను తొలగించడం జరిగిందని ఆమె తెలిపారు. 15రోజులలోపు 18 సంవత్సరాలు నిండిన ఓటర్లను గుర్తించి నమోదు చేయాలని, చనిపోయిన వారిని గుర్తించి జాబితా నుండి తొలగించి జాబితా సిద్ధం చేయాలని ఆమె తెలిపారు. వనపర్తి జిల్లాలో 290 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు ఆమె తెలిపారు. కమిషన్ ఆదేశాల ప్రకారం 18, 19 సంవత్సరాలు పూర్తియిన ఓటర్లు 15వేల500 మంది ఓటర్లు నమోదు అయి ఉండాలని ఇందులో మన జిల్లా కేవలం 4.33%(674) మాత్రమే నమోదు చేయడం జరిగిందని, రాష్ట్రంలో చాలా తక్కువగా నమోదు ఉన్నదని ఆమె తెలిపారు. ఇంకా 14వేల 859మంది ఓటర్లను నమోదు చేయవలసి ఉందని ఆమె అన్నారు. 20 నుండి 29 సంవత్సరాలు పూర్తైన ఓటర్లు 71,093మంది నమోదు అయి ఉండాలని ఇందులో 41వేల 250మంది నమోదు చేయడం జరిగిందని ఇంకా 30వేల మంది ఓటర్లు నమోదు చేయవలసి ఉందని అన్నారు. బూత్ స్థాయి అధికారులు ఇంటింటికి వెళ్లి ఓటరు నమోదు పూర్తి చేయాలని ఆమె తెలిపారు. ఫామ్-6ద్వారా నూతన ఓటర్లను తప్పని సరిగా నమోదు చేయాలని, ఫామ్-6(బి) ద్వారా ఆధార్ సీడింగ్ చేయాలని ఆమె తెలిపారు. జనవరి 5వ తేదీలోపు ప్రత్యేక అధికారులు, బీఎల్ఓ లు, సూపర్‌వైజర్లు పోలింగ్ కేంద్రాలను పరిశీలించి, ఎలాంటి పొరపాట్లు లేకుండా పకడ్బందీగా ఓటరు జాబితా పూర్తి చేయాలని ఆమె తెలిపారు. ఓటర్ నమోదు వివరాలను గరుడ యాప్‌లో నమోదు చేయాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి.వేణుగోపాల్, ఎంఆర్ఓ రాజేందర్ గౌడ్, మున్సిపలన కమిషనర్లు, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# 100 పడకల ఆసుపత్రిని ప్రారంభించాలి...

### - పూర్తి స్థాయిలో వైద్య సిబ్బందిని ఏర్పాటు చేయాలి...
### - డీసీసీ జిల్లా అధ్యక్షులు, అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ



సమావేశంలో మాట్లాడుతున్న డీసీసీ జిల్లా అధ్యక్షులు, అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ

**అచ్చంపేట, డిసెంబర్ 07, ప్రభాతవార్త:** నల్లమల్ల పరిసర ప్రాంతంలోని ప్రజలకు నాణ్యమైన వైద్యాన్ని అందించేందుకు నిర్మించిన 100 పడకల ఆసుపత్రిని వెంటనే ప్రారంభించి ఈ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సదుపాయాలను అందించేందుకు పూర్తి స్థాయిలో వైద్య సిబ్బందిని నియమించాలని డీసీసీ జిల్లా అధ్యక్షులు, అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ డిమాండ్ చేశారు. బుధవారం మార్నింగ్ వాక్‌లో వంశీకృష్ణ తన కార్యకర్తలతో కలిసి ఆసుపత్రిని సందర్శించారు. అచ్చంపేట పట్టణంలో 100 పడకల ఆసుపత్రిని నిర్మించి చాలా కాలం అయినప్పటికి ప్రారంభించకపోవడానికి ఎందుకు వెనుకాడుతున్నారని ఆయన ప్రశ్నించారు. ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని ఎన్నికలకు ముందు ఆసుపత్రిని ప్రారంభించి సిబ్బందిని నియమించడంలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని, 15 రోజుల్లో ఆసుపత్రిని ప్రారంభించకపోతే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నా, కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఉమ మహేశ్వర శ్రీ చెన్నకేశవ ఎత్తి పోతల పథకం సంగతేమిటని, లిఫ్ట్ ఇరిగేషన్‌కు సంబంధించినటువంటి అనుమతులు ఇప్పటి వరకు లేవని, డీపీఆర్ పర్యావరణ అనుమతులు, నీటి కేటాయింపులు ఏ అనుమతులు కూడా ఇప్పటి వరకు రాలేదన్నారు. 2018 ఎన్నికలకు ముందు సీఎం కేసీఆర్, మంత్రివర్యులు హరీష్‌రావులు అమ్రాబాద్ ఎత్తిపోతల పథకం కోసం గతంలోనే శిలఫలకాలు వేశారని, ఎన్నికలు సమీపిస్తుండటంతో నియోజకవర్గ ప్రజలను మోసం చేసేందుకు మరోసారి శిలఫలకాలు వేస్తున్నారే తప్ప నియోజకవర్గ ప్రజలకు న్యాయం చేయాలనే తపన లేదని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ సాగు, తాగు ప్రాజెక్టులకు వ్యతిరేకం కాదని, ప్రాజెక్టులను నిర్మిస్తే మేము సహకరిస్తామనే విషయాన్ని గుర్తించాలని, ఎన్నికల ముందు ప్రజలకు మాయ మాటలు చెప్పి మభ్య పెట్టుకోవడానికి వాగ్ధానాలు చేయకూడదని, అచ్చంపేటను అభివృద్ధి పర్చాలంటే ఇచ్చిన హామీలను నేరవేర్చాలన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీనివాసులు, గోపాల్‌రెడ్డి, మల్లేష్, మహబూబ్‌అలీ, అజయ్, పవన్, ఖాదర్, భరత్‌రెడ్డి, మహేష్ తదితరులు ఉన్నారు.

## గిరిజన భవన్‌లో బోరు డ్రిల్లింగ్ పనులు ప్రారంభం..

**వెల్దండ, డిసెంబర్ 07, ప్రభాతవార్త:**వెల్దండ మండల కేంద్రంలోని గిరిజన భవన్‌లో బుధవారం గిరిజన భవనం మండల అధ్యక్షులు పంతునాయక్ బోరు డ్రిల్లింగ్ పనులకు భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన భవన్ ఆవరణలో ఇప్ప టికే నూతన సీసీ బెడ్ పనులను పూర్తి చేశామని, అన్ని వసతులతో గిరిజన భవన్‌ను అందు బాటులోకి తీసుకొచ్చేందుకు అన్ని విధాల కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు పాండునాయక్, లోక్యనాయక్, వెంకట్‌నాయక్, కీమ్యనాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ నర్సింగ్‌నాయక్, శంకర్‌నాయక్, నారాయణనాయక్, శ్రీనునాయక్, జయరాంనాయక్, రవినాయక్, లక్ష్మణ్ నాయక్‌తో పాటు తదితరులు ఉన్నారు.



బోరు డ్రిల్లింగ్ పనులను ప్రారంభిస్తున్న దృశ్యం

## కల్వకుర్తి వాసవీక్లబ్ నూతన కమిటీ ఎన్నిక...

**కల్వకుర్తి, డిసెంబర్ 07, ప్రభాతవార్త:**కల్వకుర్తి పట్టణ వాసవీక్లబ్ 2023 సంవత్సర నూతన కమిటీని అంతర్జాతీయ వాసవీక్లబ్ ఉపాధ్యక్షులు జూలూరి రమేష్‌బాబు, వాసవీక్లబ్ గవర్నర్ కల్వ హరికృష్ణలు ప్రకటించారు. వాసవీక్లబ్ అధ్యక్షులుగా చిదిరే శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శిగా కల్వ ఆంజనేయులు, కోశాధికారిగా దుర్గి అశోక్‌లు ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన వాసవీక్లబ్ కమిటీని అంతర్జాతీయ వాసవీక్లబ్ ఉపాధ్యక్షులు జూలూరి రమేష్‌బాబు నివాసంలో శాలువాలతో సన్మానించి అభినందనలు తెలిపారు. వాసవీక్లబ్ సేవలను ప్రజలకు మరింత విస్తృత పర్చాలన్నారు. కార్యక్రమంలో వాసవీక్లబ్ జిల్లా సెక్రటరి ఇరువెంటి రమేష్, శివ్వ జగదీశ్వర్, దాచేపల్లి మనోహర్, శివ, శ్రీనివాసులు తదితరులు ఉన్నారు.



వాసవీక్లబ్ నూతన కమిటీని సన్మానిస్తున్న దృశ్యం

## సీనియర్ షూటింగ్ బాల్ పోటీలకు గురుకుల విద్యార్థులు ఎంపిక

**అభినందించిన రిటైర్డ్ పీఈటీ గోపాలం**

**మక్తల్, డిసెంబరు 07 ప్రభాతవార్త :** ఈనెల 9 నుండి 11 వరకు మహ్మదాబాద్ జిల్లా కేసముద్రంలో జరిగే తెలంగాణ రాష్ట్రస్థాయి సీనియర్ షూటింగ్ బాల్‌పోటీలకు మహిళా విభాగంలో మహాత్మా జ్యోతిభాయ్ పూలె ఎల్లమ్మకుంట బిసి బాలికల గురుకుల పాఠశాల నర్వ విద్యార్థినులు రమణమ్మ పీఈటి, ఎ. సింధుజ, జయలలిత, సి. రాధమ్మ, వైష్ణవి, అచలబాయి ఆరుమంది రాష్ట్రస్థాయి సీనియర్ షూటింగ్ బాల్ మహిళల పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపల్ సుగుణశ్రీ,పీఈటీ రమణమ్మ బుధవారం ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. రాష్ట్రస్థాయి షూటింగ్ బాల్ పోటీలకు ఎంపికైన రమణమ్మ పీఈటీని, విద్యార్థినిలను తెలంగాణ రాష్ట్ర షూటింగ్ బాల్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు బి. గోపాలం, జిల్లా అధ్యక్షుడు జి. గోపాల్‌రెడ్డి, గౌరవాధ్యక్షుడు తాన్‌సింగ్, పాఠశాల వైస్ ప్రిన్సిపల్ బి.శైలజ, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు అభినందించారు.



విద్యార్థులను అభినందించిన ఉపాధ్యాయులు

## రోగులకు మెరుగైన వైద్య సేవలందించాలి..

**కల్వకుర్తి, డిసెంబర్ 07, ప్రభాతవార్త:**రోగులకు మెరుగైన వైద్య సేవలందించాలని ఎంపీపీ సామ మనోహర చెన్నకేశవ అన్నారు. బుధవారం కల్వకుర్తి మండలంలోని రఘుపతిపేటలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఎంపీపీ సామ మనోహర చెన్నకేశవ సందర్శించి ఆసుపత్రిలోని రికార్డులను పరిశీలించారు. రోగులకు అందుతున్న వైద్య సేవలపై రోగులను అడిగి తెలుసుకున్నారు. విధుల్లో ఉన్న వైద్య బృందం గైర్హాజరిపై ఆరా తీసి విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. అదే విధంగా జెడ్పీహెచ్‌ఎస్ పాఠశాలను సందర్శించి 10వ తరగతిలోని ఎస్సెస్సీ బోర్డు పరీక్షల నిర్వహణపై ఉపాధ్యాయులను అడిగి తెలుసుకొని విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ ఆంజనేయులు, గ్రామ సర్పంచ్ రేణుక ఎల్లయ్య, ఎంపీటీసీ సునితకుర్మయ్య, స్థానిక ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.



రికార్డులను పరిశీలిస్తున్న ఎంపీపీ సామ మనోహర చెన్నకేశవ

## తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం తాడూర్ మండల కమిటీ ఎన్నిక

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, డిసెంబర్ 07, ప్రభాతవార్త:**తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం తాడూర్ మండల నూతన కమిటీ అధ్యక్ష కార్యదర్శులు బాలరాజు కావలికాశన్న ఎన్నికయ్యారు.బుధవారం తాడూర్ మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహా ఆవరణలో భీమన్న అధ్యక్షతన నిర్వహించిన మండల సభలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా భీమన్న, సహాయ కార్యదర్శులుగా కృష్ణయ్య, పరమేష్, కమిటీ సభ్యులుగా లక్ష్మమ్మ, బాలుసేన్, బాలచెన్నయ్య తదితరులు ఎన్నికయ్యారు. ఈ సభకు ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం నాగర్‌కర్నూల్ జిల్లా ప్రధాన కార్యదర్శి నరసింహ మాట్లాడుతూ జిల్లాలో కనీస వేతన చట్టాన్ని సవరించకపోవడం కూలీలకు అన్యాయం చేయడమేనన్నారు. ఉపాధి హామీ పథకం చట్టాన్ని పూర్తి స్థాయిలో అధికారులు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ నెల 10న జిల్లా కేంద్రంలో సంఘం జిల్లా విస్తృత స్థాయి సమావేశం ఏర్పాటు చేసి కూలీల సమస్యలపై కూలంకుషంగా చర్చించి భవిష్యత్తు ప్రణాళికలను రూపొందించుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు అంతటి కాశన్న తదితరులు ఉన్నారు.



తాడూర్ మండల తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం నూతన కమిటీ

## సబ్ రిజిస్టర్ కార్యాలయాన్ని అనువైన స్థలంలో ఏర్పాటు చేయాలి..

**వనపర్తి టౌన్,డిసెంబర్ 07 ప్రభాతవార్త:** జిల్లా కేంద్రానికి సుదూర ప్రాంతంలో కాకుండా ప్రజలకు అనువైన స్థలంలో సబ్ రిజిస్టర్ కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలని కౌన్సిలర్లు కోరారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలోని మున్సిపాలిటీ కార్యాలయంలో కౌన్సిలర్ మున్సిపల్ కమిషనర్ విక్రంసింహారెడ్డికి వినతిపత్రాన్ని అందజేశారు. జిల్లా కేంద్రంలోని ఓ వార్డుకు పెద్దఎత్తున నిధులు మంజూరు చేయడం పట్ల కౌన్సిలర్లు అసహనాన్ని వ్యక్తం చేయడం తో పాటు. కౌన్సిలర్ సమావేశంలో అంశాన్ని లేవనెత్తి ప్రశ్నిస్తామని వారు చర్చించుకున్నారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్‌లు పాకనాటి కృష్ణయ్య, చీర్ల సత్యం, సమద్, జంపన్న, నాయకులు కృష్ణయ్య, గోపాల్ యాదవ్, రహీం, తదితరులు ఉన్నారు.



మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేస్తున్న కౌన్సిలర్లు

# శ్రీశ్రీశ్రీ స్వయంభూ లక్ష్మి వెంకటేశ్వరస్వామికి పట్టువస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే



స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పిస్తున్న ఎమ్మెల్యే దంపతులు



స్వామివారి కళ్యాణోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే దంపతులు



స్వామివారి కళ్యాణోత్సవంలో పాల్గొన్న భక్తులు

**మల్దకల్, డిసెంబరు 07 ప్రభాతవార్త :** మంగళవారం రాత్రి గద్వాల నియోజకవర్గం మల్దకల్ మండల కేంద్రంలోని శ్రీశ్రీ స్వయంభూ లక్ష్మి వెంకటేశ్వర (తిమ్మప్పస్వామి) బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఎమ్మెల్యే దంపతులు బండ్లజ్యోతి కృష్ణమోహన్‌రెడ్డి, తనయుడు బండ్ల సాయిసాకేత్‌రెడ్డిలకు ఈఓ, వేదబ్రాహ్మణులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఎమ్మెల్యే దంపతులు బండ్ల జ్యోతి కృష్ణమోహన్‌రెడ్డి స్వామివారి కళ్యాణ మహోత్సవం సందర్భంగా స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించి స్వామివారి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు. స్వయంభూ లక్ష్మి వెంకటేశ్వరస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే దంపతులు స్వామివారి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా అంగరంగ వైభవంగా తిమ్మప్పస్వామి బ్రహ్మోత్సవాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించడం జరిగిందని అన్నారు. దర్శనానికి వచ్చే భక్తులకు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయడం జరిగిందని భవిష్యత్తులో తెలంగాణ రాష్ట్రంలో ఒక పుణ్యక్షేత్రం వలె అభివృద్ధి చెందే విధంగా కృషి చేస్తామని తెలిపారు. స్వామివారి ఆశీస్సులతో గద్వాల నియోజకవర్గ ప్రజలందరికి, రైతులకు వ్యవసాయ రంగంలో పాడి పరిశ్రమలు సుఖ సంతోషాలతో అష్టైశ్వర్యాలతో దినదినాభివృద్ధి చెందాలని కోరుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపిపిలు రాజారెడ్డి, విజయ్, పిఎసిఎస్ ఛైర్మన్ తిమ్మారెడ్డి, మండల రైతుబంధు సమితి అధ్యక్షుడు మధుసూదన్‌రెడ్డి, సర్పంచ్ యాకోబు, కౌన్సిలర్ నాగిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు వెంకటన్న, ఆలయ ఛైర్మన్ ప్రహ్లాదరావు, జములమ్మ, ఆలయ కమిటి డైరెక్టర్ శంకర్, తెరాస పార్టీ నాయకులు శేషంపల్లి నర్సింహులు, అజయ్, శ్రీనివాస్‌రెడ్డి, నరెందర్, ఆంజనేయులు, చంద్రశేఖర్‌రెడ్డి, మధునాయకి, భాస్కర్‌గౌడ్, నాయకులు, కార్యకర్తలు, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల ఉపకార వేతనాల రిజిస్ట్రేషన్లు వేగవంతంగా పూర్తి చేయాలి...

**- కళాశాల స్థాయి ఉపకార వేతనాలపై సమీక్షా సమావేశంలో అదనపు కలెక్టర్ ఎస్.మోతిలాల్**

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, డిసెంబర్ 07, ప్రభాతవార్త:**జిల్లాలోని అన్ని కళాశాలల షెడ్యూల్డ్ కులాల విద్యార్థుల ఉపకార వేతనాల రిజిస్ట్రేషన్లను శుక్రవారం నాటికి పూర్తి చేయాలని జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎస్.మోతిలాల్ సంబంధిత కళాశాల ప్రిన్సిపాల్స్‌ను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ, విద్యాశాఖ అధికారులు, కళాశాలల ప్రిన్సిపాల్స్‌తో కళాశాల స్థాయి ఎస్సీ శాఖ ద్వారా ఫ్రీ మరియు పోస్ట్‌మెట్రిక్ ఉపకార వేతనంలపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో అదనపు కలెక్టర్ పాల్గొని మాట్లాడారు. జిల్లాలోని జూనియర్, డిగ్రీ, పీజీ, మోడల్ స్కూల్ జూనియర్ కళాశాలలు మొత్తం 81 ఉన్నాయని, ఇందులో 3947మంది ఎస ఈస విద్యార్థులకు ఉపకార వేతనాలు పొందుటకు అర్హులని, వీరిలో ఇప్పటి వరకు 1942 మంది రిజిస్ట్రేషన్లు చేసుకున్నారని తెలిపారు. మొదటి సంవత్సరంలో చేరిన విద్యార్థులు, ఇప్పటికే చదువుచున్న ద్వితీయ, ఇతర సంవత్సరం విద్యార్థులు రెన్యూవల్, పెండింగ్ స్కాలర్‌షిప్‌లకు సంబంధించి ఆధార్ అంథంటికేషన్ పూర్తి చేసి మిగిలిన 2005 మంది విద్యార్థుల రిజిస్ట్రేషన్లు శుక్రవారం నాటికి పూర్తి చేయాలని, హార్డ్ కాపీలు సంబంధిత సంక్షేమ శాఖ అధికారికి అందజేయాలని కళాశాలల ప్రిన్సిపాల్స్‌కు సూచించారు. అదే విధంగా ఫ్రీ మెట్రిక్ జిల్లాలోని అన్ని పాఠశాలల్లో 5 నుంచి 10వ తరగతి వరకు 6791 మంది ఎస్సీ విద్యార్థులు ఉపకార వేతనాలకు అర్హులని, ఇప్పటి వరకు కేవలం 228 మంది విద్యార్థులు మాత్రమే రిజిస్ట్రేషన్లు చేసుకున్నారని, మిగిలిన 6563 మంది విద్యార్థుల రిజిస్ట్రేషన్లు పూర్తి చేయాలని మండల విద్యాధికారులను ఆదేశించారు. 5 నుంచి 8వ తరగతి వరకు రూ.1000 నుంచి రూ.1500, 9,10 వ తరగతి విద్యార్థులకు రూ.3వేలు అందిస్తామన్నారు. విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా ప్రభుత్వం నుంచి అందుతున్న ఉపకార వేతనాలు విద్యార్థులకు నేరుగా అందేలా ప్రతి ఒక్కరు అంకిత భావంతో పనిచేయాలని సూచించారు.సమావేశంలో షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి రామ్‌లాల్, డీఈఓ గోవిందరాజులు, డీఈఓ వెంకటరమణ, లీడ్ బ్యాంక్ మేనేజర్ కౌశల్, కిశోర్ పాండే, వివిధ కళాశాలల ప్రిన్సిపాల్స్, వసతి గృహ వెల్ఫేర్ అధికారులు, మండల విద్యాధికారులు తదితరులు ఉన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ మోతిలాల్

# ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలి..

**మండల పరిషత్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన జడ్పీ ఛైర్మన్ వనజమ్మ**

**నారాయణపేట, డిసెంబరు 07 ప్రభాతవార్త :** జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ కె. వనజ ఆంజనేయులుగౌడ్ దామరగిద్ద మండల పరిషత్ కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. మండల పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతిని ఎంపిడిఓ, పంచాయతీరాజ్ ఏఈ, ఎంపిఓలను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్ పనులను ఈ నెలాఖరు వరకు పూర్తి చేయాలని ఆదేశించారు. దామరగిద్ద గ్రామంలో కొత్తగా నిర్మించిన అండర్ గ్రౌండ్ డ్రైనేజీని పరిశీలించారు.పక్కనే ఉన్న అంగన్‌వాడి సెంటర్‌ను తనిఖీ చేశారు. ఆహారం నాసిరకంగా ఉండడాన్ని చూసి సిబ్బందిని మందలించారు. అంగన్‌వాడి పిల్లల హాజరు రిజిస్టర్‌ను తనిఖీ చేశారు. ఆ తర్వాత కాన్‌కుర్తి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను తనిఖీ చేసి,పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. అలాగే రూ. 5 లక్షల జడ్పీ నిధులను వెచ్చించి నిర్మించిన స్కూల్ టాయిలెట్స్‌ను, రూ. 5లక్షల జడ్పీ నిధులను వెచ్చించి నిర్మించిన స్కూల్ కంపౌండ్ వాల్‌ను పరిశీలించారు. స్కూల్ పరిధిలోని ఉర్దూ మీడియం స్కూల్‌ను పరిశీలించారు. పక్కనే ఉన్న అంగన్‌వాడి సెంటర్‌లో పిల్లలకు గుడ్లు ఇవ్వకుండా దాచిపెట్టినందుకు అంగన్‌వాడి ఆయాను మందలించి, ఆ గుడ్లను పిల్లలకు పంచిపెట్టించారు. అంగన్‌వాడి టీచర్ గైర్హాజరు కావడానికి గల కారణాన్ని వెంటనే నివేదిక అందించలని జడ్పీ సీఈఓను ఆదేశించారు. కార్యక్రమంలో జడ్పీ సీఈఓ జ్యోతి,ఎంపిపి నర్సప్ప, ఎంపిడిఓ శశికళ, ఎంపిఓ రామన్న, పంచాయతీరాజ్ ఏఈ, జిల్లా పరిషత్ సూపరింటెండెంట్ రామచందర్‌రావు, క్యాతన్‌పల్లి శ్రీరాములు, కాన్‌కుర్తి జడ్పీహెచ్‌ఎస్ హెచ్‌ఎం విశ్వనాథం, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



అంగన్‌వాడి విద్యార్థులకు భోజనం వడ్డిస్తున్న జడ్పీ ఛైర్‌పర్సన్

# దేవాలయాలాభివృద్ధికి తోడ్పాటు...

**- బీజేపీ రాష్ట్ర నాయకులు సతీష్ మాదిగ**

**అచ్చంపేట, డిసెంబర్ 07, ప్రభాతవార్త:**అమ్రాబాద్ మండల కేంద్రంలోని శ్రీ అమరేశ్వర స్వామి దేవాలయంలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు సతీష్ మాదిగ దేవాలయాభివృద్ధిలో భాగంగా రూ.5లక్షలు విరాళంగా అందించనున్నట్లు ప్రకటించారు. బుధవారం రూ.1లక్ష చెక్కును దేవాలయ కమిటీకి అందించారు. అదే విధంగా అమ్రాబాద్ మండల కేంద్రంలోని 3 ఎకరాల భూమి డబుల్ బెడ్‌రూం ఇండ్ల సాధన సమితి ఆధ్వర్యంలో సతీష్ మాదిగకు వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరు డబుల్ బెడ్‌రూం ఇండ్లు, కళాకారులకు పెన్షన్లు, 3 ఎకరాల భూమి ఇచ్చే వరకు ప్రజల తరుపున పోరాటం చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, నిరుపేదలు ఆత్మగౌరవంగా బ్రతికేలా చేస్తానన్నారు. అదే విధంగా మండల కేంద్రంలో నిర్మిస్తున్న పెద్దమ్మ తల్లి దేవాలయ నిర్మాణానికి శ్రీకృష్ణయాదవ కమిటీకి రూ.1లక్ష విరాళాన్ని అందించారు. కార్యక్రమంలో దేవాలయ కమిటీ అధ్యక్షులు నాగరాజు, మహిళా అధ్యక్షురాలు పాపిశెట్టి భాగ్యలక్ష్మి, వైస్ ఎంపీపీ ఆగేపల్లి ప్రణీత, నీలం రవి, బొడ్డుపల్లి శ్రీనివాసులు, జబ్బు కృష్ణయ్యయాదవ్, నోముల సత్యంగౌడ్, నోముల గణేష్, సైదులు, మల్లేష్, సత్తయ్య, అనిల్, సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు శ్రీశైలం, ప్రధాన కార్యదర్శి రాములు, పెద్ధమ్మతల్లి దేవాలయ కమిటీ అధ్యక్షులు టేకులపల్లి లింగం, సభ్యులు మహేష్, సత్తయ్య తదితరులు ఉన్నారు.



అమరేశ్వర్ దేవాలయాభివృద్ధికి విరాళం అందజేస్తున్న సతీష్ మాదిగ

# స్పెషల్ డ్రైవ్ పేరుతో అధిక ఫెనాల్టీలను నిలుపాలి...

**-రవాణా రంగ కార్మికుల సమస్యలను పరిష్కరించి సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలి...**

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, డిసెంబర్ 07, ప్రభాతవార్త:**స్పెషల్ డ్రైవ్ పేరుతో రాష్ట్ర ప్రభుత్వం విధిస్తున్న అధిక ఫెనాల్టీలను నిలుపాలని తెలంగాణ పబ్లిక్ అండ్ ప్రైవేటు ట్రాన్స్ పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి పోదిల రామయ్య డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 20 లక్షల మంది రవాణా రంగ కార్మికులు రవాణా రంగంలో పనిచేస్తున్న వారికి ఎలాంటి సంక్షేమ కార్యక్రమాలు లేవని, ప్రభుత్వపరంగా సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి అనేక రకాల సంక్షేమ సౌకర్యాలు కల్పించాలని రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని వివిధ సెంటర్లలో ఆటో అడ్డాల దగ్గర నిరసన కార్యక్రమం నిర్వహించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులకు నష్టదాయకమైన ఏ చట్టాన్ని రాష్ట్రంలో అమలు చేయమని, నిండు అసెంబ్లీలో ప్రకటించిన రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఎంవీయాక్ట్ 2019 చట్టం రాకముందే 2017 అక్టోబర్‌లో జీవో ఎంఎస్ నెంబరు 26న విడుదల చేసి 12 పాయింట్ల పద్దతిని అమలు చేసి వేల సంఖ్యలో లైసెన్స్‌లు రద్దు చేశారని, వందల సంఖ్యలో కార్మికుల జీవితాలపై దెబ్బకొట్టారన్నారు. ప్రభుత్వం తీసుకొచ్చినటువంటి ఈ నిర్ణయం వల్ల రవాణా రంగ కార్మికులు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని, కాబట్టి తక్షణమే మోటర్ వాహనాల చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని, ప్రైవేటు ఫైనాన్స్‌వేధింపులు, అధికారుల వేదింపులు ఆపాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో యాదయ్య, బాబు, నాగేష్‌గౌడ్, ఖాజా, సిరాజ్, మహేష్, గోపాల్, రామచంద్రి, ఖాజా, రజాక్, మహమ్మద్, లింగం, చాంద్, శ్రీను, రాజు, కుర్మయ్య, చందు, పరమేష్ తదితరులు ఉన్నారు.




నిరసన కార్యక్రమం వ్యక్తం చేస్తున్న దృశ్యం

## రూ.2లక్షల ఎల్‌ఓసీ అందజేసిన మంత్రి

**వనపర్తి ప్రతినిధి,డిసెంబర్ 07 ప్రభాతవార్త:** వనపర్తి పట్టణంలోని గాంధీ నగర్ కు చెందిన షహనాజ్ బేగం భర్త అస్లాం అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతుందన్న విషయం తెలుసుకున్న రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి హైదరాబాద్‌లోని మంత్రుల నివాసంలో అస్లాం కి రూ.2లక్షల ఎల్‌ఓసీ ని అందజేశారు.



## ఏబీవీపీ రాష్ట్ర మహాసభల గోడ పత్రిక విడుదల

**వెల్దండ, డిసెంబర్ 07, ప్రభాతవార్త:**ఏబీవీపీ 41వ రాష్ట్ర మహాసభ గోడపత్రికను మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, మోడల్ పాఠశాలలో ఏబీవీపీ నగర కార్యదర్శి బొమ్మిశెట్టి ఉమేష్ ఆధ్వర్యంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఉమేష్ మాట్లాడుతూ దేశ స్థాయిలో విద్యారంగ సమస్యలపై పోరాడి ఎన్నో సమస్యలను పరిష్కరించిందని, దేశంలోనే అతి పెద్ద విద్యార్థి సంఘంగా ఏబీవీపీ అవతరించిందన్నారు. కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు కుమార్, ప్రవీణ్‌కుమార్, సాయిరెడ్డి, శ్రీకాంత్, చరణ్‌తో పాటు తదితరులు ఉన్నారు.




## దేవరకద్ర వ్యవసాయ మార్కెట్‌ధరలు

**దేవరకద్ర,డిసెంబరు 07 ప్రభాతవార్త:** దేవరకద్ర వ్యవసాయ మార్కెట్ యార్డుకు బుధవారం 202 కింటాళ్ళ సోనాధాన్యాన్ని రైతులు విక్రయానికి తీసుకవచ్చారు. అయితే కింటాల్ సోన ధాన్యానికి అత్యధికంగా రూ.2369 ధర పలికింది. అలాగే అతి తక్కువగా రూ.2009 ధర పలికింది. అలాగే రైతులు 7 కింటాళ్ళ హంస ధాన్యాన్ని విక్రయానికి తీసుకవచ్చారు. అయితే కింటాల్ హంస ధాన్యానికి అత్యధికంగా 1900 ధర పలికింది. అలాగే అతితక్కువగా రూ.1809 ధర పలికింది. 32 కింటాళ్ళ ఉల్లిని రైతులు విక్రయానికి తీసుకవచ్చారు. అయితే అత్యధికంగా కింటా ఉల్లికి రూ.1400 ధర పలికింది. అలాగే అతితక్కువగా రూ.1200 ధర పలికినట్లు మార్కెట్ అధికారులు తెలిపారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

**ఊర్కొండ, డిసెంబర్ 07, ప్రభాతవార్త:**ఊర్కొండ మండలం దార గోపాల్ కుమారుడు అక్షయ్ అనారోగ్య రీత్య హైదరాబాద్ లోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీరాష్ట్ర నాయకులు, మాధారం గ్రామ సర్పంచ్ ధ్యాప నికిల్‌రెడ్డి దార గోపాల్‌ను పరామర్శించి అక్షయ్ ఆరోగ్య పరిస్థితి తెలుసుకొని రూ.10వేల ఆర్థిక సహాయం అందజేసి అండగా నిలుస్తానని హామీ ఇచ్చారు.



## నీట్‌లో సీట్లు సాధించిన స్కాలర్స్ కళాశాల విద్యార్థులు



విద్యార్థులను అభినందిస్తున్న కళాశాల యాజమాన్యం

**వనపర్తి ప్రతినిధి, డిసెంబర్ 7 ప్రభాతవార్త:** వనపర్తి జిల్లా కేంద్రంలోని స్కాలర్స్ కళాశాల విద్యార్థులు 2022-23 నీట్‌లో సీట్లు సాధించారు. స్కారల్స్ కళాశాల యాజమాన్యం విద్యార్థులను శాలువా, బొకేలతో అభినందించారు. నీట్ సీటు సాధించిన విద్యార్థులు కె.రాజశేఖర్ కాకతీయ వైద్యకళాశాల వరంగల్, హర్షవర్దన్ ప్రభుత్వ వైద్య కళాశాల జగిత్యాల, డి.అక్షయ ప్రభుత్వ వైద్య కళాశాల సంగారెడ్డి, టి.శ్రీశాంతి ప్రభుత్వ కళాశాల నాగర్‌కర్నూల్ లలో సీటు సాధించారు. ఈ కార్యక్రమంలో కళాశాల యాజమాన్యండా.పి.జగదీశ్వర్, డా.జి.వరప్రసాద్‌రావు, బి.నాగేశ్వర్‌రెడ్డి, డా.ఎల్.సత్యనారాయణ రెడ్డి, కళాశాలప్రిన్సిపల్ ఎ.శ్రీధర్, బి.మధేసూదన్ గుప్త, బోధన మరియు బోధనేతర సిబ్బంది విద్యార్థుల పాల్గొన్నారు.

## వైభవంగా అంజన్నకు పంచామృతాభిషేకం

**-కొనసాగుతున్న చిన్నరాజమూర్ ఆంజనేయస్వామి బ్రహ్మోత్సవాలు -నేడు రథోత్సవం**

**దేవరకద్ర, డిసెంబరు 7 ప్రభాతవార్త:** జిల్లాలోని పేరెన్నికగన్న దేవరకద్ర మండలంలోని చిన్నరాజమూర్ శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానంలో బుధవారం స్వామి వారికి పంచామృతాభిషేకం పూజా కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. స్వామి వారి బ్రహ్మోత్సవాలలో భాగంగా ఈ పవిత్ర పూజా కార్యక్రమాన్ని కన్నుల పండువలా నిర్వహించారు. అలాగే అలంకరణ, అశ్వవాహనసేవ తదితర పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ నెల 5 నుండి స్వామి వారి ఉత్సవాలు జరుగుతున్నాయి. ఈ సందర్భంగా స్వామి వారి సన్నిధిలో వైభవపేతంగా ఈ పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా దేవస్థానంలో ఈ పూజా కార్యక్రమాన్ని సాంప్రదాయరీతిలో కన్నులపండువలా నిర్వహించారు. అలాగే వివిధ పూజాకార్యక్రమాలను కూడ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని వివిధ ప్రాంతాలనుండి దేవస్థానానికి భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చారు. ఈ సందర్భంగా స్వామి వారి మూల విరాట్‌ను వివిధ రకరకాల పూలతో పాటు వివిధ ఆభరణాలతో సార్వాంగ సుందరంగా అలంకరిం చారు. స్వామి వారి ఉత్సవ విగ్రహాన్ని కూడ అలంకరించారు. ఈ కార్యక్ర మంలో దేవస్థానం చైర్మెన్, ఫౌండర్ ట్రస్టీ గోపాలచారి, మేనేజర్ ప్రసాద్‌లతో పాటు పురోహితులు తదితరులు పాల్గొన్నారు.

**నేడు రథోత్సవం:** దేవరకద్ర మండలంలోని చిన్నరాజమూర్ శ్రీ ఆంజనేయస్వామి బ్రహ్మోత్సవాల భాగంగా స్వామి వారి సన్నిధిలో ఉత్సవాల నాల్గవరోజు గురువారం అర్ధ రాత్రి దాటిన తరువాత స్వామి వారి రథోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. దీనికి గాను స్వామివారి రథానికి రంగులు వేసి ముస్తాబు చేశారు. దీనికి గాపు దేవ స్థానం వద్ద అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఉత్సవాలలోని ప్రధాన ఘట్టమైన ఈ పవిత్ర కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుండి భక్తులు అధికసంఖ్యలో హాజరవుతారు. ఈ సందర్భంగా స్వామి వారిని రథంపై అశేష జనావళి తిలకిస్తుండగా ఊరేగిస్తారు. అలాగే మహా అలంకరణ, గజవాహనసేవ, పంచామృతాభిషేకం, వివిధ సంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించనున్నారు. అంతేగాకుండా తదితర పూజా కార్యక్రమాలను నిర్వహించనున్నారు.



చిన్నరాజమూర్‌లో స్వామి వారికి పూజలు చేస్తున్న పురోహితులు

## ఊరికి దూరంగా గుట్టలలో రిజిస్ట్రేషన్ ఆఫీస్ అవసరం లేదు

**● వనపర్తి పట్టణంలోనే రిజిస్ట్రేషన్ ఆఫీస్ ఉండాలి : అఖిలపక్ష ఐక్యవేదిక సంయుక్త డిమాండ్**

**వనపర్తి టౌన్, డిసెంబర్ 7 ప్రభాతవార్త:** వనపర్తిలో మాఫియా డాన్‌లా తయారైన ఒకరు తన చేతిలో ఉన్న రియల్ ఎస్టేట్ వ్యాపారులకు లబ్ది చేరే విధంగా తమ పెట్టుబడిదారుల వెంచర్ వెనకాల రిజిస్ట్రేషన్ ఆఫీస్ చేస్తున్నారని పలు అక్రమాలకు పాల్పడుతున్న ఈ ప్రజా ప్రతినిధి గతంలో నమ్మచెరువు కుంటను చదును చేసి రియల్‌ఎస్టేట్ వ్యా పారులకు లబ్ది చేరే విధంగా పార్కు, రోడ్డు చేయాలని చూస్తే అచలపక్ష ఐక్యవేదిక అడ్డుకొని దాన్ని కాపాడడం జరిగిందని అన్నారు. ఆ తరువాత కొద్దిగా సైలెంట్ గా ఉన్న ఈ ప్రజా ప్రతినిధి మళ్లీ తన అక్రమాలకు పాల్పడుతూ మంత్రినే తప్పుదారి పట్టిస్తున్నఈ మాఫియా డాన్ ప్రజలకు ఇబ్బందికరంగా ఊరికి దూరంగా రిజిస్ట్రేషన్ ఆఫీసును ఏర్పాటు చేసే విధంగా షాపులు కలుపుతూ చేస్తున్న ఈ కార్యక్రమాన్ని ఖండిస్తే వనపర్తి పట్టణంలోనే రిజిస్ట్రేషన్ ఆఫీస్ ఉండాలని ప్రజలంతా కోరుకుంటున్నారని తయ చేసి మంత్రి ఇంత డెవలప్మెంట్ చేసి ఈ చిన్న విషయంలో బదనాం కావద్దని వేడుకుంటున్నామని అన్నారు. ఇలాగే గతంలో అప్పాయిపల్లి దగ్గర తన వెంచర్‌లో భూమి పూజ చేయడం జరిగిందని అక్కడ లాభం రాలేదని మళ్లీ ఇక్కడ అందుకే బుధవారం ఐజీ రిజిస్టర్‌కి వినతిపత్రం రిజిస్టర్ ద్వారా పంపడం జరుగుతందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో అచలపక్ష ఐక్యవేదిక ఉపాధ్యక్షులు వెంకటేశ్వర్లు, నందిమల్ల చంద్రమౌళి, జానంపేట రాము, బొడ్డుపల్లి సతీష్, పొట్టినేను గోపాలకృష్ణ నాయుడు, దస్తావేజు విలేకరులు, రియల్‌ఎస్టేట్ వ్యాపారులు తదితరులు పాల్గొన్నారు.



రిజిస్టర్‌కు వినతిపత్రం అందిస్తున్న అఖిలపక్ష నాయకులు

## వ్యభిచారం, అక్రమ రవాణా అదుపుకు గట్టి చర్యలు చేపట్టాలి

**వనపర్తి టౌన్, డిసెంబర్7 ప్రభాతవార్త:** వ్యభిచారం, మహిళల అక్రమ రవాణా అదుపుకు గట్టి చర్యలు తీసుకోవాలని ఎన్ఎఫ్ఐ డబ్ల్యు జిల్లా అధ్యక్షులు పి.కళావతమ్మ బుధవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. సైబరాబాద్ పరిధిలో వేలమంది యువతులతో వ్యభిచారం, జనగాం లో ఇద్దరు బాలికలతో పడుపు వృత్తి, రాజధాని పాత బస్తీ ప్రాంతంలో యువతుల శరీర భాగాల చిత్రీకరించి వ్యాపారం సంఘటనలపై స్పందించారు. ఇవి భయం, బాద కలిగించేవన్నారు. నిందితుల అరెస్టుపై హర్షం వ్యక్తం చేశారు. ఆడ పుట్టుక పుట్టడమే శాపమైందని వాపోయారు. పేదరికం, అమయకత్వం ఆసరాగా గ్రామీణ యువతులను ఎక్కువగా ఆకర్షిస్తున్నారని పేర్కొన్నారు. రాష్ట్రంలోని కొన్ని ప్రధాన పవిత్ర స్థలాలు, జాతరల పరిసరాలు కూడా అడ్డాలు అవుతున్నాయన్న ప్రచారం ఉందని అన్నారు. హైదరాబాద్ నగరమే తెలంగాణ రాష్ట్రంలోని ప్రధాన పట్టణాలు, ఉమ్మడి జిల్లాల కేంద్రంఆలలో సోదాలు చేస్తే మరి కొన్ని వ్యభిచార గృహాలు బయటపడుతాయని అభిప్రయాపడ్డారు. విముక్తి లభిస్తుందని అన్నారు. ప్రభుత్వం ప్రత్యేక దృషి పెట్టాలని డిమాండ్ చేశారు.

## ఓటరుగా నమోదు చేసుకోండి : తహసీల్దార్



**ఖిల్లాఘణపురం, డిసెంబర్7 ప్రభాతవార్త:** మండల పరిధిలో 18సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్క వయోజనుడు ఓటరుగా నమోదు చేసుకోవాలని బుధవారం తహసిల్దార్ భానుప్రకాష్ తెలిపారు. కొత్త ఓటర్ల నమోదు కార్యక్రమం కొన సాగుతున్న నేపథ్యంలో బీఎల్ఓల దగ్గర అంగన్వాడీ టీచర్స్ వద్ద యాప్‌లలో ఆన్‌లైన్ సెంటర్లల్లో 17 సంవత్సరాలు పూర్తి అయినయువతీ, యువకులు కొత్త ఓటర్లుగా నమోదు చేసుకోవచ్చునని అన్నారు. ప్రజాస్వామ్య దేశంలో ఓటు వేయడం ప్రతిఒక్కరి ప్రాథమిక హక్కుఅనిఅభివర్ణించారు. యువతీ, యువకులు ఓటరుగా నమోదు చేసుకోవడంలో అశ్రద్ద వహించరాదని అన్నారు. ఓటరుగా నమోదు చేసుకోవాల్సి నయువతీ, యువకులు ఆధార్‌కార్డు, ఫోటో 10వ తరగతి చదివిన ధ్రవపత్రంతో ఆన్‌లైన్ సెంటర్‌లో నమోదు చేసుకోవచ్చని తెలిపారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న మహిళకు ఆర్థిక సహాయం



**కల్వకుర్తి, డిసెంబర్7, ప్రభాతవార్త:** కల్వకుర్తి మున్సిపాలిటికి చెందిన నీలమ్మ అనారోగ్యంతో బాధపడుతున్న విషయాన్ని కాలనీ వాసుల ద్వారా తెలుసుకున్న ఐక్యత ఫౌండేషన్ సభ్యులు బుధవారం నీలమ్మను పరామర్శించారు. ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, ఎన్ఆర్ఐ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి సమకూర్చిన రూ.5వేల ఆర్థిక సహ యాన్ని అందించారు. కార్యక్రమంలో దస్తగిర్, బాలకృష్ణయాదవ్, కోటేశ్వర్‌రావు, ఐక్యత ఫౌండేషన్ సభ్యులు శ్రీపతి రాజు, ఆవ గణేష్, హసన్, షఫీ, శేఖర్ తదితరులు ఉన్నారు.

## పురుగుల మందు సేవించి మహిళ మృతి

**ఉప్పునుంతల, డిసెంబరు7 ప్రభాతవార్త:** మండలంలోని పిరట్వాన్‌పల్లి గ్రామా నికి చెందిన దొడ్ల లక్ష్మమ్మ అలియాస్ పద్మ (33) అనే మహిళ పురుగుల మందు సేవించి మృతి చెందినట్లు ఎఎస్సై అంజయ్య తెలిపారు. ఆయన కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. మంగళవారం తన ఇంట్లో పురుగుల మందు సేవించి అపస్మారక స్థితిలోకి చేరుకుంది. ఇరుగు పొరుగు వారు గమనించి వెంటనే అచ్చంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స నిర్వహించిన వైద్యుల సూచనల మేరకు మెరుగైన వైద్యం కోసం అంబులెన్స్ ద్వారా హైదరాబాద్‌కు తరలించారు. చికిత్స పొందుతూ మంగళవారం సాయంత్రం మృతి చెందినట్లు ఎఎస్సై వివరించారు. మృతురాలి భర్త దొడ్ల జంగయ్య గతరెండు సంవత్సరాల క్రితం మృతి చెందాడు. మృతురాలికి ముగ్గురు పిల్లలు ఉన్నట్లు ఎఎస్సై పేర్కొన్నారు. మృతురాలిని ఆమె దాయాదులు దొడ్ల మల్లయ్య, ఆయన సతీమణి సుమలత, బాలయ్య, బుచ్చమ్మలు మానసికంగా వేధింపులకు గురి చేశారని మృతురాలి తండ్రి నల్గొండ జిల్లా దేవరకొండ తెలుగుపల్లి గ్రామానికి చెందిన దగ్గు సత్తయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎఎస్సై అంజయ్య తెలిపారు. మృతదేహానికి పోస్టుమార్టం నిమిత్తం అచ్చంపేట ఆసుపత్రికి తరలించి పోస్టుమార్టం నిర్వహించినట్లు ఎఎస్సై తెలిపారు.



పురుగుల మందు సేవించి మృతి చెందిన మహిళ

## మంత్రి నిరంజన్‌రెడ్డి బాధ్యత వహించాలి



మహబూబ్‌నగర్ సహకార కేంద్ర కార్యాలయం అధికారి రవి కుమార్‌కు వినతిపత్రం అందిస్తున్న బీజేపీ నాయకులు

**వనపర్తి టౌన్, డిసెంబర్7 ప్రభాతవార్త:** మంత్రి నిరంజన్ రెడ్డి బాధ్యత వహించాలని, వనపర్తి సహకార కేంద్ర బ్యాంకు పొట్టి శ్రీరాములు విగ్రహం దగ్గర నిర్మించినటువంటి షాపింగ్ కాంప్లెక్స్ సంబందించిన లక్షల రూపాయలు కిరాయి వసూల్లో గోల్మార్ నాబార్డ్ రూల్ ప్రకారం రైతులకు మైదా గ్రూపులకు సేవా దృక్పథంతో విశ్రాంతి గదులు నిర్మించాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి.కృష్ణ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కానీ కమర్షియల్ షాపులు నిర్మాణం చేసి వాటి కిరాయి డబ్బులు ప్రజా ప్రతినిధులు కొందరు వారి సొంత అకౌంట్లో జమ చేసుకొని అవినీతికి పాల్పడుతున్నారని గతంలో బీజేపీ తరుపున వీధి అవినీతి బాగోతం గురించి అధికారులకు చెప్పడం జరిగిందని హడావిడిగా ఆనాడు మేము ఎటువంటి అవినీతి కి పాల్పడలేదని ప్రతి నెల రూ.3వేల కిరాయి కట్టినట్లు తప్పుడు రికార్డులు చూపించారని ఆయన ఎద్దేవ చేశారు. ఒక్కొక్క షాపు దగ్గర రూ.15వేలు, 12వేలు కిరాయి వసూలు చేసి వారి అకౌంట్లో జమ చేసుకొని అవినీతి పాల్దరని ఈ అవినీతికి అంతటిలో ఆగకుండా ఇలాగే జరుగుతున్నదని స్థానికంగా సంబంధిత సహకార కేంద్ర మంత్రి శాఖలో ఇంత అవినీతి జరుగుతుంటే సొంత ఊర్లో మంత్రి నిరంజన్ రెడ్డి పట్టించుకోకుండా ఎందుకు ఉన్నారని ఆయన అన్నారు. మీరు స్పందించకపోతే తేదీ 7న జిల్లా డీసీసీబీ మహబూబ్ నగర్ సహకార కేంద్ర కార్యాలయం అధికారి రవి కుమార్ కు వినతిపత్రం అందివ్వడం జరిగిందని తెలిపారు. అవినీతికి పాల్పడ్డ డబ్బులను తిరిగి రప్పించి వారిని సింగిల్‌విండో బాధ్యతలు నుంచి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేసిందని తెలిపారు. సహకార కేంద్ర మంత్రి నిరంజన్ రెడ్డి ఉంటూ ఇంత అవినీతి భాగవతం జరుగుతున్న కూడా వారి మీద చర్యలు తీసుకోకుండా వారిని కాపాడుతున్నారని అన్నారు. వెంటనే మంత్రి చర్య తీసుకొని విచారన జరిపి అవినీతికి పాల్పడిన వారిని సస్పెండ్ చేయించాలని చెప్పి డిమాండ్ చేశారు. ఒకవేళ ఈ షాపింగ్ కాంప్లెక్స్‌లో అవినీతి జరగలేదంటే 30 సంవత్సరాల ఒకే సిద్దాంతంలో పని చేసినటువంటి మేము రాజకీయాల నుండి శాశ్వతంగా తొలగిపోతామని మంత్రి నిరంజన్ రెడ్డి తెలియజేస్తున్నామని మీశాఖలో జరిగినటువంటి అవినీతి బాగోతాన్ని సరిచేయాలని డిమాండ్ చేశారు. రైతులకు సంబంధించిన సహకార కేంద్రాల ద్వారా రైతులను ఆర్థిక అభివృద్ధి చేయాలని ఈ మధ్యకాలంలో కేంద్ర ప్రభుత్వం నూతనంగా కమిటీలను వేస్తూ దానికి మంత్రిగా అమిత్‌షా కేంద్రసహకార మంత్రిగాకొనసాగుతున్నారు. రైతు సభ్యులకు రూ.10 లక్షలు వారికి ఆర్థిక సాయం అందించి వారిని బలోపేతం ఆర్థిక అభివృద్ధిచేయాలని కృత నిశ్చయంతో ఉన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధికారప్రతినిధి పెద్దిరాజు, వనపర్తిపట్టణ బీజేపీ ప్రధానకార్యదర్శి సూగూరు రాము, జిల్లా బీజేపీ కార్యవర్గ సభ్యులు వెంకటేష్ నాయుడు ఉన్నారు.

## గట్టుకాడిపల్లి కళ్యాణమండపం నిర్మాణ పనులు ప్రారంభం

**ఖిల్లాఘణపురం, డిసెంబర్7 ప్రభాతవార్త:** మండల పరిధిలోని గట్టుకాడిపల్లి గ్రామంలో శ్రీఅలిమేలు మంగ సమేత వెంకటేశ్వర స్వామి ఆలయ ఆవరణలో బుధవారం కళ్యాణ మండపం నిర్మాణ కు భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా దేవేందర్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ప్రత్యేక చొరవతో రూ.10 లక్షల నిధులతో కళ్యాణమండపంను ఏర్పాటు చేయడానికి పనులు ప్రారంభించినట్లు తెలిపారు. గట్టుకాడిపల్లి గ్రామంలోని అంజనగిరి క్షేత్రంలో వెంకటేశ్వర స్వామి సన్నిధానాన్ని మంత్రి నిరంజన్ రెడ్డి ఆధ్వర్యంలో పలు అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. ఆలయంలో భక్తులు సేద తీరడానికి శుభకార్యాల నిమిత్తం కళ్యాణమండపం ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఆలయం నుండి గట్టుపై కల వెంకటేశ్వర స్వామి దేవాలయం వరకు రోడ్డు నిర్మాణం పనులను వేగవంతంగా పూర్తి చేస్తామని అన్నారు. ఆలయ అభివృద్ధిపై మంత్రి ప్రత్యేక దృష్టి సారించారని అన్నారు. వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రతి నెల 7వ తేదీన భక్తులు వందలాదిగా తరలివచ్చి పూజలునిర్వహిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సామ్యా నాయక్, మానాజీపేట సర్పంచ్ సతీష్, ఆలయ కమిటీ చైర్మెన్ భద్రయ్య, గ్రామపెద్దలు, శేషాచారి వెంకటనారాయణ రెడ్డి, పంచాయితీ రాజ్ డీఈ ప్రమోద్, ఏఈ కబీర్‌దాస్, పూజారులు కన్నయ్య, శ్రీనివాసాచారి, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



కళ్యాణ మండపం నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న దృశ్యం

## శ్రీపడమటి ఆంజనేయస్వామి బ్రహ్మోత్సవాలకు పటిష్ట బందోబస్తు

**మక్తల్, డిసెంబరు7 ప్రభాతవార్త:** పట్టణ కేంద్రంలో శ్రీ పడమటి ఆంజనేయస్వామి బ్రహ్మోత్సవాలకు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని సిఐ సీతయ్య తెలిపారు. ఒక సిఐ, 10 మంది ఎస్సైలు, ఎఎస్సైలు 12 మంది, పిసిలు 107 మంది, రెండు స్పెషల్ పార్టీ పోలీసులతో మొత్తం 130 మందితో బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ పడమటి ఆంజనేయస్వామి జాతర బందోబస్తుకొచ్చిన పోలీసులకు మక్తల్ పోలీస్‌స్టేషన్‌లో భద్రతాంరమైన సూచనలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేయడం జరిగిందని, ఎలాంటి దొంగతనాలు జరగకుండా ప్రత్యేకంగా మహిళల రక్షణకోసం షీటీం పోలీసులు, దొంగతనాల నిర్మూలనకు మఫ్టీలో స్పెషల్ పోలీసులను ఏర్పాటు చేయడం జరిగిందని జాతర విధులు నిర్వర్తించే పోలీసులు అప్రమత్తంగా ఉండాలని తమకు కేటాయించిన స్థలాలలో అప్రమత్తంగా ఉంటూ నిఘా ఏర్పాటు చేయాలని తెలిపారు. జాతరలో ట్రాఫిక్ జామ్ కాకుండా ట్రాఫిక్ బందోబస్తులో ఉన్న పోలీసులు ట్రాఫిక్ డైవర్షన్ చేస్తూ పై అధికారుల సూచనలు పాటిస్తూ విధులు నిర్వర్తించాలని సిఐ తెలిపారు. కార్యక్రమంలో ఎస్సైలు పర్వతాలు, రాములు, సతీష్, శ్రీనివాస్‌రావు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సిఐ సీతయ్య, పాల్గొన్న పోలీస్ సిబ్బంది

### అయ్యప్పపూజలో టీపీసీసీ సంయుక్త కార్యదర్శి కాటం

**దేవరకద్ర, డిసెంబరు7 ప్రభాతవార్త:** దేవరకద్రలో బుధవారం జరిగిన అయ్యప్పస్వామి పడిపూజలో దేవరకద్రకు చెందిన టీపీసీసీ సంయుక్త కార్యదర్శి కాటం ప్రదీప్‌కుమార్‌గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహకుడు బల్సుపల్లి శంకర్‌తో కలసి ఆయన స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రదీప్‌కుమార్‌గౌడ్‌కు గురుస్వాములు కరుణంరాజు, బాల్‌రాజ్‌లు స్వామి వారి ప్రసాదాన్ని అందజేశారు.



## పేదలను ఆదుకుంటున్న డీఎన్ఆర్



మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేస్తున్న దృశ్యం

**ఊర్కొండ, డిసెంబర్7, ప్రభాతవార్త:** మండలంలో ఎవ్వరికి ఏ ఆపద వచ్చిన ఆత్మబంధువై, ఆత్మీయ సోదరుడిలా, అనునిత్యం వెన్నంటే ఉంటున్న నేత కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, మాధారం గ్రామ సర్పంచ్ ధ్యాప నికిల్‌రెడ్డి అని మాజీ సర్పంచ్ వెంకటయ్యగౌడ్ కొనియాడారు. బుధవారం ఊర్కొండ మండలంలోని ఇప్పపహడ్ గ్రామానికి చెందిన సల్వాది పెద్ద నాగయ్య అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, మాధారం గ్రామ సర్పంచ్ ధ్యాప నికిల్‌రెడ్డి మృతుని కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తపరుస్తూ తక్షణ సహాయంగా రూ.5వేల ఆర్థిక సహాయాన్ని సమకూర్చారు. గ్రామ మాజీ సర్పంచ్ వెంకటయ్యగౌడ్, కాంగ్రెస్ సేవాదళ్ జిల్లా ప్రధాన కార్యదర్శి దుబ్బ యాదయ్యలు మృతుని కుటుంబాన్ని పరామర్శించి నికిల్‌రెడ్డి సమకూర్చిన రూ.5వేల ఆర్థిక సహాయాన్ని మృతుని కుటుంబానికి అన్ని విధాలుగా అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదల కళ్లలో ఆనందాన్ని చూడటమే లక్ష్యంగా డీఎన్ఆర్ పనిచేస్తున్నారన్నారు. బడుగు, బలహీన వర్గాల ఆశా జ్యోతిగా నిలుస్తూ పేద వారి ఆశీస్సులు పొందుతున్న మహనీయుడని కితాబిచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్‌గౌడ్, దుబ్బ మల్లేష్, నాగరాజు, చంద్రశేఖర్, హరికృష్ణ, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

## చలో ఢిల్లీ కరపత్రాల విడుదల



చలో ఢిల్లీ కరపత్రాలను విడుదల చేస్తున్న దృశ్యం

**కల్వకుర్తి, డిసెంబర్7, ప్రభాతవార్త:** మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ పిడమర్తి రవి నేతృత్వంలో ఎస్సీ వర్గీకరణ సాధనకై డిసెంబర్ 12, 13 తేదీల్లో ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్దధర్నా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని మాదిగ జేఏసీ జిల్లా అధ్యక్షులు పోలే రాజు అన్నారు. బుధవారం కల్వకుర్తి పట్టణంలోని ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో మాదిగ జేఏసీ జిల్లా అధ్యక్షులు పోలే రాజు, ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ ఆధ్వ ర్యంలో నిర్వహించిన చలో ఢిల్లీ కరపత్రాల విడుదల కార్యక్రమానికి ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ శంకర్‌నాయక్, స్వేరో సీనియర్ నాయకులు కాటిక రామస్వామిలు ముఖ్య అతిథులుగా హజరై విడుదల చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ బీజేపీ అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో ఎస్సీ వర్గీకరణ చేస్తానని హామీ ఇచ్చి ఎనిమిదేళ్ల గడుస్తున్న ఎస్సీ వర్గీకరణ ఊసేత్తడం లేదన్నారు. పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు పెట్టి అమలు చేయాలని, లేని యెడల కేంద్ర ప్రభుత్వంపై ఉద్యమాలకు సిద్ధమన్నారు. కార్యక్రమంలో పోలే హరికృష్ణ, శివ కుమార్, రమేష్ తదితరులు ఉన్నారు.

## చిన్నారులకు అన్నప్రాసన



గర్భిణీలకు పౌష్టికాహారం అందజేస్తున్న కౌన్సిలర్

**కల్వకుర్తి, డిసెంబర్ 7, ప్రభాతవార్త:** కల్వకుర్తి మున్సిపాలిటిలోని 17వ వార్డులోని అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం చిన్నారులకు అంగన్‌వాడీ కేంద్రంలో అన్నప్రాసన కార్యక్రమానికి కౌన్సిలర్ ఏజాస్ పాల్గొన్నారు. గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు గుడ్లు, పాలు, పౌష్టికాహారం అందించారు. చిన్నారులచే అన్నప్రాసన కార్యక్రమాన్ని నిర్వహించారు. త్వరలోనే అంగనవాడీ కేంద్రానికి ఫ్యాన్, కుర్చీలు అందజేస్తానని తెలిపారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ శివలీల, ఆశా వర్కర్ స్వాతి తదితరులు ఉన్నారు.

## పేదలను ఆదుకోవడమే ఏకైక లక్ష్యం



మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేస్తున్న దృశ్యం

**ఊర్కొండ, డిసెంబర్ 7, ప్రభాతవార్త:** పేదలను ఆదుకోవడమే ఏకైక లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, మాధారం గ్రామ సర్పంచ్ ధ్యావనికిల్‌రెడ్డి పనిచేస్తున్నారని డీఎన్ఆర్ సభ్యులు పేర్కొన్నారు. ఎవ్వరికి ఏ ఆపద వచ్చిన ప్రేమానురాగాలతో తన మన అనే తారతమ్యం, తేడా లేకుండా నేనున్నానంటూ భరోసానిస్తూ చేయూతనిస్తూ ఆదుకుంటున్నారని పేర్కొన్నారు. మండలంలోని మాధారం గ్రామానికి చెందిన అంకురి ఇస్తారి బుధవారం అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందాడు. మృతుని కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, మాధారం గ్రామ సర్పంచ్ ధ్యాప నికిల్‌రెడ్డి ప్రగాఢ సానుభూతి తెలియజేసి రూ.5వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. మృతుని కుటుంబాన్ని డీఎన్ఆర్ సభ్యులు పరామర్శించి అన్ని వేళలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా డీఎన్ఆర్ సభ్యులు మాట్లాడుతూ పేద కుటుంబాలకు ఆదప లో ఆదుకుంటున్న డీఎన్ఆర్‌కు మండల వాసులు అండగా ఉంటున్నారని, మాకు ఇలాంటి నాయకుడు ఉండటం మండల వాసుల అదృష్టంగా భావిస్తున్నామన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, డీఎన్ఆర్ యువసేన సభ్యులు తదితరులు ఉన్నారు.

## ఎస్ఎఫ్ఐ బహిరంగ సభను జయప్రదం చేయండి

**వనపర్తి టౌన్, డిసెంబర్7 ప్రభాతవార్త:** ఉద్యమాల పురిటిగడ్డ ఉస్మానియా యూనివర్సిటీలో ఈనెల 13 నుంచి 16వరకు జరిగే ఎస్ఎఫ్ఐ 17వ అచలభారత మహాసభల సందర్భంగా 13వ తేదీ రోజున జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలని వనపర్తి జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో బహిరంగసభ గోడపత్రికలను విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ వనపర్తి జిల్లా కార్యదర్శి ఎం.ఆది మాట్లాడుతూ ఈనెల 13వ తేదీన హలో విద్యార్థి ఛలో హైదరాబాద్ పేరుతో ఎస్ఎఫ్ఐ 17వ జాతీయ మహాసభల సందర్భంగా ఇందిరాపార్కు దగ్గర నిర్వహించే బహిరంగ సభను జయప్రదం చేయాలని విద్యార్థి లోకానికి పిలుపునివ్వడం జరిగింది. ఈ బహిరంగ సభలో ప్రధాన వక్తగా త్రిపురమాజీ ముఖ్యమంత్రి మాణిక్ సర్కార్, ఎస్ఎఫ్ఐ జాతీయ అధ్యక్షులు, కార్యదర్శి వీ.పీ.సాను, మయుక్ బిశ్వాస్, జాతీయ నాయకత్వం పాల్గొంటుందని తెలిపారు.



ఎస్ఎఫ్ఐ మహాసభల గోడపత్రికను విడుదల చేస్తున్న దృశ్యం

# కార్పొరేట్ స్థాయిలో మొగలిరావల్ చెరువు ప్రభుత్వ పాఠశాల

- టైబెల్టు, ఐడి కార్డుతో పాఠశాలకు విద్యార్థుల రాక
- పాఠశాలకు ప్రహరీతోడ నిర్మించాలంటున్న విద్యార్థులు



మొగలిరావల్ చెరువు గ్రామ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు టై, బెల్టు, ఐడెంటి కార్డుతో పాఠశాలకు వచ్చిన విద్యార్థులు

**ఇటిక్యాల, డిసెంబరు 7 ప్రభాతవార్త:** మండల పరిధిలోని మొగలి రావల్ చెరువు, ఉదండపురం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో ఉన్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థినీ, విద్యార్థులు ప్రైవేట్ కార్పొరేట్ స్థాయిలో చదువుకుంటున్న విద్యార్థుల తరహాలోనే పాఠశాలకు ప్రతిరోజు టై, బెల్టు, ఐడెంటి కార్డు, యూనిఫాంతో ప్రతిరోజు పాఠశాలకు వస్తూ విద్యనభ్యసిస్తున్నారు. పాఠశాలల హెచ్ఎం రమేష్, హెచ్ఎం నాగరాజు పాఠశాల ఉపాధ్యాయుడు భీముడు,ఉపాధ్యాయుల సమన్వయంతో 1 నుండి 5వ తరగతి 40 మంది విద్యార్థులు ఉండగా తల్లిదండ్రుల సహకారంతో ఉపాధ్యాయులు ప్రత్యక్ష చొరవ తీసుకుని ప్రైవేట్ కార్పోరేట్ స్థాయి పాఠశాల తరహాలోనే తమ విద్యార్థులకు కూడా టై, బెల్టు, ఐడెంటి కార్డు ఏర్పాటు చేసి యూనిఫాంతో ప్రతిరోజు పాఠశాలకు రావడంతో విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేస్తున్నారని అలాగే విద్యార్థులు కూడా పాఠశాలకు సంతోషంగా వస్తున్నారని



హెచ్ఎం రమేష్ తెలిపారు. పాఠశాల తరగతి గదిలో విద్యార్థులకు తెలుగు ఒత్తుల పట్టిక, తెలుగు గుణింతాల పట్టిక, వారాలు, సంవత్సరంలోని నెలలు, జంతువుల పేర్లతో తరగతి గదిలోని గోడలకు డిజిటల్ రూపంలో బోర్డులు తయారుచేసి విద్యార్థులకు అందుబాటులో ఉంచారు. వాటిద్వారా విద్యార్థులు సునాయాసంగా అన్ని తెలుసుకుని నోట్‌బుక్‌లలో రాస్తూ చదువుతూ విద్యనభ్యసిస్తున్నారు. అదేవిధంగా దేశంకోసం వివిధ రంగాలలో పనిచేసిన మహనీయుల ఫొటోలతో కూడిన ఒకే వరుసలో అందరి మహనీయుల చిత్రపటాలను కూడా పాఠశాల తరగతి గదిలో ఏర్పాటు చేశారు.

**పాఠశాలకు కంపౌండ్‌వాల్ నిర్మించాలి:** మొగలి రావల్ చెరువు గ్రామ ప్రభుత్వ పాఠశాల గద్వాల నుండి పూడూరు మీదుగా ఇటిక్యాల మండల కేంద్రానికి వెళ్లే రహదారికి పక్కనే ప్రధాన రోడ్డు ఉండడంతో రోడ్డుకు ఆనుకుని ఉన్న రేకుల భవనంలో అంగన్‌వాడి స్కూల్ పిల్లలు కూడా ఉండడంతో పొరపాటున పిల్లలు రోడ్డుపైకి వెళితే ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయని పాఠశాల ఏర్పడి 15 సంవత్సరాలు అవుతున్న పాఠశాలకు ప్రహరీగోడ నిర్మించడం లేదని గ్రామస్తులు వాపోతున్నారు. ఎన్నోసార్లు అధికారుల దృష్టికి తీసుకుపోయిన పాఠశాలకు ప్రహరీగోడ మంజూరు కావడం లేదని గ్రామస్తులు ఉపాధ్యాయులు వాపోతున్నారు. పాఠశాలకు ప్రహరీగోడ లేకపోవడంతో విద్యార్థులు మలమూత్ర విసర్జన కోసం బయటికి వెళ్తే ఏం జరుగుతుందోనని ఇటు ఉపాధ్యాయులు, అటు తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. జిల్లా ఉన్నతాధికారులు, అధికార పార్టీ ప్రజాప్రతినిధులు తక్షణం స్పందించి పాఠశాలకు కొత్త ప్రహరీ గోడ నిర్మించాలని గ్రామస్తులు విద్యార్థులు కోరుతున్నారు.

## ఆధార్ సెంటర్‌ను పునరుద్ధరించండి

**అమరచింత,డిసెంబర్ 7 ప్రభాతవార్త:** అమరచింత మండల కేంద్రంలో ఉన్నటువంటి ఆధార్ సెంటర్ గత 5నెలలుగా బంద్ కావడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురువుతున్నారని వాపోయారు. మున్సిపాలిటీ అబరచింతతో పాటు 14గ్రామాలు ఉన్నాయని మరిచుట్టూ మండలాల ప్రజలు కూడా అనేక మంది అమరచింతకు వస్తుంటారని ఆధార్ సెంటర్ బంద్ కావడంతో తప్పులను సరి చేయడానికి మొబైల్ నెంబర్ యాడ్ చేయడం, బయోమెట్రిక్ వేయడం, కొత్తగా ఆధార్ నమోదు చేయడం. చిన్న చిన్న సవరణలకు సైతం ఆత్మకూరు, చిన్న చింతకుంట మండలాలకు ప్రజలు వెళ్లి ప్రయాసలకు గరవుతూ రవాణా ఖర్చులకే పెద్దఎత్తున ప్రజల సొమ్ము లూటీ అవుతున్నదని వాపోయారు. కొత్త జిల్లాలు, మండలాలు ప్రజలకు అందుబాటులో ఉండాలని ఉద్దేశంతో నెలకొల్పినప్పటికీ ఇటువంటి చిన్న సమస్యల పట్ల అధికారుల నిర్లక్ష్యం సరికాదని కావున జిల్లా కలెక్టర్ ఈడీఎం వెంటనే స్పందించి అమరచింత ఆధార్ సెంటర్‌ను పునరుద్దరించాలని కోరారు.

## సరళసాగర్ సాగునీటి విడుదల



**మదనాపురం,డిసెంబర్ 7 ప్రభాతవార్త:** సరళాసాగర్ ఆయకట్టు రైతులకు రబీ పంటలకు సాగునీరు బుధవారం ఎంపీపీ పద్మావతమ్మ,జడ్పీటీసీ కృష్ణయ్య యాదవ్ విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సరళాసాగర్ నీటిని రైతులు పొదుపుగా వాడుకొని పంటలు సమృద్ధిగా పండించుకోవాలని అన్నారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు చాదగిరి, జిల్లా రైతు బంధు సమితి సభ్యులు రవీందర్ రెడ్డి, కోఆప్షన్ సభ్యులు చాంద్‌పాషా, సరళాసాగర్ లిఫ్ట్ సంఘం అధ్యక్షులు వెంకటయ్య,ఎంపీటీసీ సంగంఅధ్యక్షులు కురుమన్న, డైరెక్టర్లు నరసింహులు , రాములు గౌడ్, మండల యూత్ ప్రెసిడెంట్ రాజు కుమార్, ఉపసర్పంచ్ డబ్బు కృష్ణయ్య, ప్రవీణ్ కుమారన రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## నర్సరీలను పరిశీలించిన డీఆర్‌డీఓ



నర్సరీలో పరిశీలిస్తున్న డీఆర్‌డీఓ కృష్ణయ్య

**పెద్దమందడి,డిసెంబర్7 ప్రభాతవార్త:** హరితహారంలో భాగంగా ఈ ఏడాది వర్షాకాలంలో మొక్కలు నాటడానికి ప్రతి గ్రామంలోని మొక్కలు నాటడానికి నర్సరీలను త్వరలోనే పూర్తి చేయాలని డీఆర్డీఓ కృష్ణయ్య అన్నారు. బుధవారం మండల పరిధిలోని జంగమాయిపల్లి, బలిజపల్లి, పామిరెడ్డి పల్లి, ముందరతాండ,దొడగుంటపల్లి గ్రామాలలో నర్సరీలను పరిశీలించారు. ప్రతి గ్రామంలోనే నర్సరీలో 10వేల మొక్కలు పెంచడానికి నర్సరీలో సిద్ధంగా ఉంచాలని నాణ్యతమైన విత్తనాలువేసి త్వరలోమొక్కలు వచ్చే విధంగా చూడాలని అన్నారు. అదే విధంగా పెద్దమందడి, మణిగిళ్ల గ్రామాలలో ఐకేపీ ద్వారా నిర్వహించే ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ధాన్యం కొనుగోలు త్వరలోనే పూర్తి చేయాలని అన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ అఫ్జలుద్దీన్,ఆయాగ్రామాల పంచాయితీకార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్‌లు తదితరులు పాల్గొన్నారు.

## ఆయిల్ ట్యాంకర్‌ను ఢీకొన్న కంటైనర్



ట్యాంకర్‌ను ఢీ కొట్టడంతో భారీగా ఎగిసిపడుతున్న మంటలు

**కొత్తకోట,డిసెంబర్7 ప్రభాతవార్త:** పట్టణ సమీ పంలోని టెక్కొలయ్య దర్గా వద్ద హైదరాబాద్ నుండి కర్నూలు వెళ్తున్న ఆయిల్ ట్యాంకర్ ను మంగళవారం అర్ధరాత్రి కంటైనర్ ఢీ కొట్టింది. ఆయిల్ ట్యాంకర్ టైర్‌పంక్చర్ కావడంతో పక్కకు నిలిపి ఉంచారు. దీంతో అతివేగంగా ఢీల్లీ నుండి బెంగుళూరు వైపు వెళ్తున్న పార్సల్ కంటైనర్ ఢీకొట్టింది. దీంతో ఆయిల్ ట్యాంకర్ పూర్తిగా దగ్ధం కాగా మంటలు భారీ ఎత్తున ఎగిసిపడ్డాయి. సుమారుగా రూ.20లక్షల ఆస్తినష్టం వాటిల్లినట్లు ట్యాంకర్ డ్రైవర్ మోహిన్ తెలిపారు. డ్రైవరు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## భార్యను హతమార్చిన భర్త



మృతదేహాన్ని పరిశీలిస్తున్న పోలీసులు

**కోయిల్‌కొండ, డిసెంబరు 7 ప్రభాతవార్త:** మండలంలో ఉన్న మల్కాపూర్ గ్రామానికి చెందిన కిష్టం పల్లి లలితమ్మ (38)ను భర్త కిష్టంపల్లి సాయన్న గొడ్డలితో తలపై నరికి హతమార్చిన సంఘటన చోటు చేసుకుంది. సమాచారం తెలిసిన సిఐ రాజేశ్వర్‌గౌడ్, ఎస్సై శ్రీనయ్య వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మల్కాపూర్ గ్రామ శివారులో వ్యవసాయ పొలంలో మృతురాలు మేకలు మేపుతుండగా భార్యకు వివాహేతర సంబంధం ఉందని భర్త అనుమానంతో మనసులో పెట్టుకుని చేతిలో ఉన్న గొడ్డలితో తలపై వేయడంతో తీవ్ర రక్త స్రావంతో గాయాలై అక్కడికక్కడే చనిపోయిందని వారు తెలిపారు. మృతురాలికి ఒక కుమారుడు, ఒక కూతురు సంతానం ఉందని తెలిపారు. హంతకుడైన భర్తను అదుపులోకి తీసుకోవడం జరిగిందని తెలియజేశారు.మృతురాలి తమ్ముడు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## లారీ, బైక్ ఢీ: ఇద్దరికి తీవ్ర గాయాలు





**వనపర్తి ప్రతినిధి, డిసెంబరు 7 ప్రభాతవార్త:** పట్టణంలోని మదర్ థెరిస్సా చౌరస్తా వద్ద బుధ వారం సాయంత్రం లారీని బైక్ ఢీకొనడంతో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. ఎస్సై నాగశేఖర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం పెద్దమందడి మండలం అమ్మపల్లి గ్రామానికి చెందిన ఓంకార్ యాదవ్ ద్విచక్ర వాహనంపై వస్తుండగా వీపనగండ్ల మండలం బెక్కెం గ్రామానికి చెందిన మ్యాదరి గోపాల్ లిఫ్ట్ అడిగి ఓంకార్ యాదవ్ ద్విచక్ర వాహనంపై వస్తున్నాడు. ఈ క్రమంలో మదర్ థెరిస్సా జంక్షన్ వద్ద లారీని బైక్ ఢీకొట్టడంతో ఓంకార్ యాదవ్‌తో పాటు మ్యాదరి గోపాల్‌కు తీవ్ర గాయాల య్యాయి. గాయపడిన వారిని 108 అంబులెన్స్ ద్వారా వనపర్తి ఆసుపత్రికి తరలించి చికిత్స నిర్వహిస్తున్నారు.

## పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించాలి



విద్యార్థినిలకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న జిడిసిఓ

**పెద్దమందడి, డిసెంబరు 7 ప్రభాతవార్త:** జిల్లాలోని అన్ని కస్తూర్బా పాఠశాలలో చదివే విద్యార్థినిలు పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించి జిల్లాకు పేరు తీసుకురావాలని జిల్లా బాలికల అభివృద్ధి అధికారిణి సుబ్బలక్ష్మి అన్నారు. బుధవారం పెద్దమందడి కస్తూర్బా పాఠశాలలో విద్యార్థినిలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో డబ్బు ఖర్చుచేసి బాలికల విద్యను ప్రోత్సహించేందుకు కస్తూర్బా పాఠశాలలను నెలకొల్పడం జరిగిందని అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని విద్యలో రాణించాలని ఆమె పిలుపునిచ్చారు. ఆరు నుండి పదవ తరగతి విద్యార్థినిలకు దుప్పట్లు పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు. పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది ప్రత్యేక చొరవ తీసుకుని పదవతరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు తీసుకోవాలని సూచించారు. వ్యక్తిగత పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. అనంతరం విద్యార్థినిల కోసం చేసిన భోజనాన్ని పరిశీలించారు. ఎస్ఓ లక్ష్మీదేవమ్మ, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## కాలువ పనులను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్

**వనపర్తి టౌన్,డిసెంబర్ 7 ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ముందుచూపుతో జిల్లా కేంరదంలో పలు అభివృద్ధి పనులు వేగవంతంగా నడుస్తున్నాయని అందులో భాగంగానే మున్సిపాలిటీ పరిధి 5వ వార్డులో గల వశ్యంతడా, ముందు తండాకు త్వరలోనే కృష్ణమ్మ జలసవ్వడిలు చేయనున్నదని మున్సిపల్ చైర్మెన్ గట్టు యాదవ్ ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. తండాకు వచ్చిన సమయంలో మంత్రి నిరంజన్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు తన సొంత ఖర్చులతో నిర్మిస్తున్న కాలువను నాయకులు రమేష్ నాయక్, బాలరాజు తో కలిసి మున్సిపల్ చైర్మెన్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రి నిరంజన్ రెడ్డి ఏపని చేసినా ముందు చూపు భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని చేస్తారన్నారు. పక్కనే కృష్ణమ్మ జలసవ్వడిలు చేస్తున్న తరుణంలో సైతం జిల్లా కేంద్రానికి చుక్క నీరు రాని రోజుల నుండి నేడు నియోజకవర్గ పరిధిలో ప్రతి గ్రామానికి కృష్ణమ్మ జలాలను తీసుకొని వచ్చిన నిపడం జరిగిందని, వశ్యతండాకు కెఎల్ఐ ద్వారా దాదాపు 7కిమీ మేర కాలువను నిర్మించడం వల్ల తాండాలో దాదాపు వెయ్యి ఎకరాలకు సాగునీటిని అందిస్తున్నట్లు ఆయన వివరించారు.

## ఘనంగా మల్దకల్ శ్రీతిమ్మప్పస్వామి తెప్పోత్సవం

**మల్దకల్, డిసెంబరు 7 ప్రభాతవార్త:** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ శ్రీ స్వయంభూ లక్ష్మి వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలలో బుధవారం తెప్పోత్సవ కార్యక్రమాన్ని కోనేరులో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అలంపూర్ జూనియర్ సివిల్ జడ్జి కవిత వెంకట కవీంద్ర దంపతులు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారికి దేవాలయ చైర్మన్ ప్రహ్లాద రావు, కార్యనిర్వహణాధికారి సత్యచంద్రారెడ్డి, అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం దేవాలయంలో పూజలు నిర్వహించి ఉత్సవ విగ్రహాలతో ఊరేగింపుగా బయలుదేరి సర్వాంగ సుందరంగా ముస్తావు చేసిన కోనేరులో స్వామివారి తెప్పోత్సవ కార్యక్రమాన్ని కన్నుల పండుగ నిర్వహించారు. కార్యక్రమాన్ని తిలకించేందుకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమంలో పుర ప్రముఖులు భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. అనంతరం శేషవాహనంపై స్వామివారిని ఊరేగింపుగా తీసుకువెళ్లారు.

## ఎమ్మెల్యే సమక్షంలో పలు పార్టీల నాయకుల చేరికలు



ఎమ్మెల్యే సమక్షంలో పార్టీలో చేరుతున్న వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న దృశ్యం

**కల్వకుర్తి, డిసెంబర్7, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ చేపడుతున్న అభివృద్ధి,సంక్షేమ పథకాలు పార్టీల కతీతంగా గడపగడపకు చేరడాన్ని చూసి ప్రతిపక్ష పార్టీల నాయకులు టీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని కల్వకుర్తి ఎమ్మె ల్యే జైపాల్‌యాదవ్ అన్నారు. బుధవారం కల్వకుర్తి పట్టణం లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో పలు పార్టీలకు చెందిన 50 మంది నాయకులు టీఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి స్వాగతించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ 76 సంవత్సరాల చరిత్రలో తెలంగాణలో ఎన్నడు అమలు కానీ సంక్షేమ పథకాలు అభివృద్ధి కేవలం 8 సంవత్సరాల్లోనే సీఎం కేసీఆర్ చేసి చూపించారన్నారు. పార్టీలో చేరిన వారికి పార్టీలో సముచిత స్థానం లభిస్తుందన్నారు. టీఆర్ఎస్ పార్టీ రూపాంతరం చెంది బీఆర్ఎస్ జాతీయ పార్టీగా మారి త్వరలో జరగనున్న రాజకీయాల్లో కీలకమైన పాత్ర పోషించనుందని, ప్రధానిగా సీఎం కేసీఆర్‌ను ప్రజలు అకాంక్షిస్తున్నారన్నారు. దేశంలో 18 బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఏ ఒక్క రాష్ట్రంలోనైనా తెలంగాణ సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారా అని ప్రశ్నించారు. దేశంలో ప్రధాని మోడీ కులాలు, మతాల మధ్య విద్వేశాలను రెచ్చగొడుతూ ప్రజలను తప్పుద్రోవ పట్టిస్తున్నారని, ప్రజలు వారికి త్వరలోనే బుద్ధి చెప్పి తరిమివేయడం ఖాయమన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం, టీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయ కులు బృంగి ఆనంద్‌కుమార్, మాజీ చైర్మన్ రాచోటి శ్రీశైలం, ఎంపీపీ సామ మనోహర చెన్నకేశవ, వైస్ ఎంపీపీ కొండూర్ గోవర్ధన్, పార్టీ పట్టణ అధ్యక్షులు బావండ్ల మధు, కౌన్సిలర్ సూర్యప్రకాష్ రావు, బాలునాయక్, నాయకులు మనోహర్‌రెడ్డి, శ్రీనివాసులు, బన్నె శ్రీనివాసులు, వట్టెపు బాలయ్య, లింగం, కిశోర్ ఉన్నారు.

## బాలల సంరక్షణ విభాగంలోని అవకతవకలపై విచారణ చేపట్టాలి

- ప్రపంచ మానవ హక్కుల సంఘం జిల్లా చైర్మన్ కడమంచి చెన్నయ్య



అధికారితో మాట్లాడుతున్న కలెక్టర్

**మక్తల్, డిసెంబరు 7 ప్రభాతవార్త:** మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖలోని బాలల సంరక్షణ విభాగం కాంట్రాక్టు ప్రాతిపదికన తీసుకున్న ఉద్యోగులు డికె కుసుమలత జిల్లా బాలల సంరక్షణ అధికారిణి అధికార దుర్వినియోగం , రెగ్యులర్ ఉద్యోగం చేస్తూ జోగులాంబ గద్వాల జిల్లాలో ఎస్‌విఎం కళాశాలలో రెగ్యులర్ పిజి చేస్తున్నారు. ఒకే సంవత్సరం రెండు రెగ్యులర్ చేయడానికి ఉండదు. ఫీజ్ రియాంబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ తీసుకుంటూ ఇక్కడ విధులకు హాజరైనట్లు జీతాలు తీసుకుంటున్నారు. ఒకే వ్యక్తి రెండు చేస్తున్నారు. అందువల్ల కళాశాలపై, జిల్లా అధికారిపై చర్యలు తీసుకోవాలని, అధికారులను, ప్రభుత్వాన్ని మోసం చేస్తూ ఇలా జీతాలు తీసుకుంటున్న వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇలా ఇదే విభాగంలో ఈ అధికారితో పాటు ఇంకా ముగ్గురు కూడా ఇదే పరిస్థితి కొనసాగిస్తున్నారు. ఎవరు పట్టించుకోకపోవడం వలన ఇదంతా జరుగుతుంది. ఈ శాఖలో ఇలాంటి వారు విధులకు ఎలాంటి న్యాయం చేయడం లేదు. అధికారులు వారిని ఉద్యోగాలు చేయడానికి తీసుకున్నారా లేక పై చదువులు చేయడానికి తీసుకున్నారా, ఈ జిల్లా పిల్లల సమస్యలపై ఏం పని చేస్తున్నారని అర్థంకాని అంశంగా మారింది. వీరిపై చర్యలు తీసుకోవాలని, ఇదే విభాగంలో మరో పోస్టు ఖాళీ ఉండగా జిల్లా సంక్షేమ అధికారి అవుట్ రిచ్ వర్కర్ పోస్టుకు పత్రికా ప్రకటన ఇచ్చి ఆ పోస్టును భర్తీ చేశారు. మరి ఖాళీగా ఉన్న పోస్టు ఎక్కడికి పోయింది. వాటిని ఎలా భర్తీ చేశారు, ఎవరికి ఇచ్చారు, ఎలా ఇచ్చారు అని వివరణ ఇవ్వాలని కలెక్టర్‌ను కోరగా సానుకూలంగా స్పందించి వెంటనే చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలి

- డీసీసీ జిల్లా అధ్యక్షులు, అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ



**అచ్చంపేట, డిసెంబర్ 7, ప్రభాతవార్త:** బూత్ స్థాయిలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసేందుకు ప్రతి కార్యకర్త కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని డీసీసీ జిల్లా అధ్యక్షులు, అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అన్నారు. బుధవారం అచ్చంపేట పట్టణంలో యూత్ కాంగ్రెస్ అన్ని మండలాల అధ్యక్షులతో నిర్వహించిన సమావేశానికి యూత్ కాంగ్రెస్ యూత్ జోడో బూత్ రాష్ట్ర ఇన్‌చార్జి ఖలీద్, డీసీసీ జిల్లా అధ్యక్షులు, అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణలు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో యూత్ జోడో, బూత్ జోడో కార్యక్రమాన్ని నాగర్ కర్నూల్ జిల్లాలో అచ్చంపేట నియోజకవర్గంలో పైలెట్ ప్రాజెక్టుగా ఎన్నుకోవడం జరిగిందని, కార్యకర్తలు పార్టీ బలోపేతానికి ప్రతిష్టాత్మకంగా కృషి చేయాల్సిన సందర్భం ఏర్పడిందని వారు సూచించారు. కాంగ్రెస్ పార్టీ చేపట్టినటువంటి సేవా కార్యక్రమాలు, అభివృద్ధి పనులు ప్రజలకు ఎప్పటికప్పుడు వివరిస్తూ ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు కార్యకర్తలు, నాయకులు ఎల్లప్పుడు అందుబాటులో ఉండాలన్నారు. కార్యక్రమంలో యూత్ రాష్ట్ర అధికార ప్రతినిధి సక్రునాయక్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రాము, వివిధ మండలాల అధ్యక్షులు పాల్గొన్నారు.

## ఘనంగా అయ్యప్పస్వామి పడిపూజ



**దేవరకద్ర,డిసెంబరు 7 ప్రభాతవార్త:** దేవరకద్రలో బుధవారం అయ్యప్ప స్వామి పడిపూజను ఘనంగా నిర్వహించారు. స్థానిక కొత్తబస్టాండు సమీపంలోని మణికంఠ ట్రెడర్స్‌షాప్ వద్ద ఈ అయ్యప్పస్వాముల పడిపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. గురుస్వామి కరణంరాజుస్వామి ఆధ్వర ంలో హరికృష్ణకన్నెస్వామి సమక్షంలో ఈ పూజ సాంప్రదాయరీతిలో నిర్వహించారు.ఈ సందర్భంగా స్వామి వారి ధర్మశాస్త్రను వివిధ రకాల పూలతో అలంకరించి ఈ పూజకు శ్రీకారం చుట్టారు. అనం తరం 18 పడిమెట్లను కూడ వివిద రకాలపూలతో పాటు పండ్లతో అలంకరించి ఈ పూజను అశేష భక్తజనావళి తిలకిస్తుండగా,అయ్యప్పభక్తుల హరినా మశ్శరణల మధ్య నిర్వహించారు.బల్లు పల్లిశంకర్ పర్యవేక్షణలో ఈ పడి పూజను నిర్వహించారు.

**అభిషేకప్రియుడికి అభిషేకాలు:** అయ్యప్పస్వామి పూజలో తేనె,పెరుగు, పంచామృతం,కుంకుమ,పసుపు,చక్కెర,పాలు ఈ విదంగా వివిద వస్తువులతో అభిషేకప్రియుడికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. దీంతో శరణుఘోషతో పూజా ప్రాంతం మారుమోగిపోయింది. భక్తిపారవశ్యంతో పులకించిపోయింది. స్వామి వారి దైవగీతాలు అలపిస్తూ అయ్యప్పస్వాములు పూజలో లీనమై తన్మయం చెందారు. పూజా మండపాన్ని శోభాయమానంగా అలంకరించారు. దీంతో భక్తులు ఆధ్యాత్మిక ప్రపంచంలోకి అడుగుపెట్టిన అనుభూతిని పొందారు.

**పూజకు హాజరైన ఎమ్మెల్యే ఆల:** దేవరకద్రలో జరిగిన అయ్యప్పస్వామి పడి పూజకు ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పూజలో పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు జెట్టినరసింహ్మారెడ్డి,మాజీ అధ్యక్షుడు శ్రీకాంత్‌యాదవ్,నాయకులు కొండ శ్రీను,కొండారెడ్డి, నరేందర్‌రెడ్డి, ఉప్పరి సత్యం తదితరులు పాల్గొన్నారు.

## టిఎస్ యుటిఎఫ్ నూతన మండల కమిటీ ఎన్నిక

**లింగాల, డిసెంబరు 7 ప్రభాతవార్త:** టిఎస్ యుటిఎఫ్ నూతన మండల కమిటిని జిల్లా ఉపాధ్యక్షులు కొర్ర శంకర్ ఆధ్వర్యంలో బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. టిఎస్ యుటిఎఫ్ మండల అధ్యక్షులు బాలాంజనేయులు, ప్రధాన కార్యదర్శి బి. గణేష్, ఉపాధ్యక్షులు ఎం. రాఘవేందర్, చాంప్లీ, కోశాధికారి భాస్కర్, ఆడిట్ కమిటి కన్వీనర్ రవినాయక్, సోషల్ మీడియా కన్వీనర్ నరేందర్, ఇతర కార్యవర్గ కమిటిని ఎన్నుకు న్నారు. కార్యక్రమంలో రాష్ట్ర బాధ్యులు ఆర్. కృష్ణ, జిల్లా కార్యదర్శి ఎల్. చందునాయక్, ఇతర సభ్యులు పాల్గొన్నారు.

## కన్నుల పండుగగా పడమటి ఆంజనేయస్వామి రథోత్సవం

**నారాయణపేట, డిసెంబరు 7 ప్రభాతవార్త :** మక్తల్ మండలంలో ఉన్న ఆంజనేయస్వామి వారి జాతర సందర్భంగా రెండవ రోజు రథోత్సవం ఘనంగా నిర్వహించారు. స్వామివారికి మొదటగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఊరేగింపుగా విగ్రహాన్ని తీసుకువెళ్లి ఏర్పాటు చేసి అశేష జనవాహిని మధ్య రథాన్ని లాగారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ ధర్మకర్తలు, వివిధ రాజకీయ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఆంజనేయస్వామి ఆలయంలో స్వాముల ఇరుముడి

**ఉప్పునుంతల, డిసెంబరు 7 ప్రభాతవార్త:** మండలంలోని వెల్టూరు ఆంజనేయస్వామి ఆలయంలో బుధవారం స్వాముల ఇరుముడి, పూజా కార్యక్రమానికి కల్వకుర్తి జడ్పీటిసి పోతుగంటి భరత్‌ప్రసాద్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అనంతరం గురుస్వాముల ఆశీర్వాదం పొందారు.ఆయనతో పాటు మాజీ జడ్పీటిసి బాలయ్య, మాజీ సర్పంచ్ నాగయ్యగౌడ్, ఆచారి, శ్రీనివాస్, సత్యనారాయణ, యాట సైదులు, భీమయ్య, గురుస్వాములు విజయ్‌కుమార్, లక్ష్మణాచారి, స్వాములు ప్రతాప్‌రెడ్డి, శ్రీను, సైదులు పాల్గొన్నారు.

## ఆశ్రమ పాఠశాలల కార్మికుల బకాయి వేతనాలను వెంటనే చెల్లించాలి

**వనపర్తి టౌన్,డిసెంబర్ 7 ప్రభాతవార్త:** డిసెంబర్ 7న జిల్లా గిరిజన సంక్షేమ అధికారి డీటీడబ్ల్యూఓ తో గిరిజన ఆశ్రమ పాఠశాలల డైలీ వైస్ కార్మికుల తొమ్మిది నెలల బకాయి వేతనాలను వెంటనే చెల్లించాలని చర్చించడం జరిగింది. 2022 ఏప్రిల్ నుంచి నేటి వరకు వేతనాలు ఇవ్వలేదని, తొమ్మిది నెలలుగా కార్మికులు వీధులు చేస్తూ కుటుంబాలు గడవక అనేక అవస్థలు పడుతూ గిరిజన హాస్టల్‌లో భోజనాలువండి వడ్డిస్తున్నారని, ప్రభుత్వం రూ.29 లక్షలు బకాయి ఉందని వెంటనే వాటిని చెల్లించాలని సీఐటీయు జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు డిమాండ్ చేశారు. లేనిచో దశల వారి ఆందోళనకు సిద్ధమవుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గిరిజన ఆశ్రమ పాఠశాల డైలీ వైజ్ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు రవి, లలితమ్మ పాల్గొన్నారు.

## తెలంగాణలో ఆయుష్మాన్ భారత్ పథకాన్ని అమలు చేయాలి

**వనపర్తి టౌన్,డిసెంబర్ 7 ప్రభాతవార్త:** వనపర్తి జిల్లా కేంద్రంలో బీజేపీ జిల్లా మహిళా మోర్చ కార్యవర్గ సభ్యులతో సమావేశాన్ని జరిపి తదుపరి వివిధ మండలాలను శ్రీరంగాపురం, కొత్తకోట మండల టౌన్, పెబ్బేరు టౌన్, గోపాల్‌పేట ను సందర్శించి శనివారం జరగబోయే జిల్లా కార్యవర్గ సమావేశానికి హాజరు కావాల్సిందిగా మండల అధ్యక్షురాలతో సమావేశాలు జరిపి బీజేపీ బలోపేతానికి చేయవలసిన కార్యచరణ ప్రణాళికలను, సంక్షేమ పథకాలను గురించి మహిళా మోర్చ ఇన్చార్జి యమునా పాఠక్ వివరిస్తూ కేంద్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందని మహిళా సాధికారికకు కృషి చేస్తుందని ఆయుష్మాన్ భారత్ వంటి పథకాన్ని తెలంగాణ ప్రభుత్వం అమలు చేయలేకపోవడం వల్ల పేదవాళ్లు చాలాఇబ్బందులకుగురవుతున్నారని ఆయుష్మాన్ భారత్ ను అమలు చేస్తే రూ.5లక్షల వరకు ఉచిత వైద్యం అందు తుందని డబుల్‌బెడ్ రూమ్ ఇండ్లుఅందటం లేదని ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలోజిల్లా అధ్యక్షురాలు వారణాసి కల్పన, ఉపాధ్యక్షురాలు సుమిత్రమ్మ, ప్రధాన కార్యదర్శి అశ్విని,రాధ, కార్యదర్శి సరోజ మండలాలను సందర్శించడం జరిగింది.పార్టీ ఆఫీసులో అధ్యక్షులు ఎద్దుల రాజవర్ధన్ రెడ్డి, బి.కృష్ణ ఇన్చార్జి సబ్బిరెడ్డి వెంకట్ రెడ్డి, నారాయణ, బొడ్డన్న, బీజేపీ నాయకులతో చిర్చండం జరిగింది.

## ఘనంగా అయ్యప్పస్వామి మహాపడి పూజ

**కొత్తకోట,డిసెంబర్ 7 ప్రభాతవార్త:** అంగరంగ వైభవంగా అయ్యప్ప స్వామి మహాపడి పూజ మండల పరిధిలోని కనిమెట్ట గ్రామ కలియుగ వైకుంఠ హరిహర అయ్యప్ప క్షేత్రం నందు నిర్వహించారు. ఆలయంలో అయ్యప్ప నామస్మరణతో మారుమోగింది. 18 మెట్లను అలంకరణ చేసి అయ్యప్ప స్వామికి నెయ్యి అభిషేకం నిర్వహించారు. అయ్యప్ప మహాపడి పూజకు రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సతీమణి వాసంతి, ఎస్పీ అపూర్వ రావు, ఎమ్మెల్యే ఆలవెంకటేశ్వర్ రెడ్డి సతీమణి ఆల మంజుల ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. మహాపడి పూజ ఎంపీపీ గుంత మౌనిక, మాజీ వైస్ ఎంపీపీ గుంత మల్లేష్ లు నిర్వహించారు. మండలంలోని అయ్యప్ప భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. గురుస్వామిగోపాలకృష్ణ స్వామి ఆధ్వర్యంలో ఈ పూజ కార్యక్రమం నిర్వహించారు.

## దేవరకద్రలో ప్రారంభమైన అఖండభజన

**దేవరకద్ర,డిసెంబరు7 ప్రభాతవార్త:** దేవరకద్రలో శ్రీ ప్రసన్నాంజనేయస్వామి ఉత్సవాలలో భాగంగా బుదవారం అఖండభజన కార్యక్రమాన్ని ప్రారంభించారు. దేవస్థానం ముందు పచ్చనిపందిరి వేసి ఈ అఖంభ భజన కార్యక్రమాన్ని సాంప్రదాయరీతిలలో నిర్వహించారు. ప్రతి ఏడాది స్వామివారి ఉత్సవాలను పట్టణప్రజలు అత్యంత ఘనంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. అందులో భాగంగానే ఈ ఏడాది కూడ స్వామివారి ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా దేవస్థానంలో పురోహితులు వివిధ పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారి మూల విగ్రహాన్ని రకరకాలపూలు,వివిధ ఆభరణాలతో సర్వాంగ సుందరంగా ముస్తాబుచేసిఅలంకరించారు.అలాగే స్వామివారికి పూజారులు శ్రీనివాసచారి,ప్రాణేశ్‌చారి,సంజీవచారిల అధ్వర్యంలో అభిషేకాలు,అర్చనలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పట్టణ ప్రజలు అధికసంఖ్యలోపాల్గొనిస్వామివారికి వివిధ పూజలు నిర్వహించారు.

**రథోత్సవానికి ఏర్పాట్లు పూర్తి:** శ్రీ ప్రసన్నాంజనేయస్వామి ఉత్సవాలలో భాగంగా గురువారం తెల్లవారుజామున నిర్వహించే స్వామి వారి రథోత్సవానికి పట్టణప్రజలు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు తదితర పూజలు నిర్వహించనున్నారు. అలాగే ఉత్సవాలలోని ప్రధాన ఘట్టమైన రథోత్సవాన్ని తెల్లవారుజామున 5.30లకు నిర్వహించనున్నారు. దీనికి గాను స్వామివారి రథానికి రంగులు వేసి ముస్తాబుచేశారు.

ఈ సందర్భంగా స్వామివారిని రథంపై గుద్దేటిచంద్రయ్య ఇంటి వరకు ఊరేగిస్తారు. ఈ కార్యక్రమంలో పట్టణప్రజలు అధికసంఖ్యలో పాల్గొని స్వామి వారికి వివిధ పూజలు నిర్వహించనున్నారు.